అనుబంధము

REGISTERED No. 1118

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 27 } మద్రాసు 1-10-40 మంగళవారము MADRAS, TUESDAY OCTOBER 1, 1940 { No. 177

గాంధి-వైస్రాయి సంభాషణల ఫలితము

జపాను వైఖరి గురించి అమెరికాలో భిన్నాభిప్రాయములు

మహాత్మునికోర్కెను రాజప్రతినిధి నిరాకరించుట

"యుద్ధప్రయత్ననిరోధమున కనుమతించుట ఇండియాకే శ్రేయముకాదు"-వైస్రాయి

"బ్రిటిషుప్రభుత్వానికి చిక్కులువెట్టకుండుటకై కాంగ్రెసు మూలసూత్రమును విడువజాలదు" - గాంధి

"కాంగ్రెసు చావవలసివచ్చినచో తనవిధినాచరించుచునే అంతరించును."

వైస్రాయికి - మహాత్మునికి జరిగిన లేఖలు

రెండుసారులు సంభాషణ జరిగినపిమ్మట, ఆచర్చాఫలితమును దెల్పుచు, కాంగ్రెసు కోరిన వాక్స్వాతంత్ర్యము నొసంగి యుద్ధప్రయత్ననిరోధం కలిగించుట భారత దేశమునకే శ్రేయస్కరం కాదని వైస్రాయిగారు మహాత్మునకు తెలియజేసిరి.

మహాత్మగాంధి జబాబు వ్రాయుచు, బ్రిటిషుప్రభుత్వమునకు యీ సమయమున చిక్కులు కల్గించుట కాంగ్రెసు ఉద్దేశం కాదని వేరొకసారి దృఢపరచుచు, అయినా అందునియుత్తమై కాంగ్రెసు మూలసిద్ధాంతమును విడనాడ జాలదనియు, కాంగ్రెసు అంతరించవలసివచ్చినచో తన విశ్వాసమును ప్రకటించుచునే అంతరించుననియు, తెలిపిరి. ఇప్పటికిని ప్రభుత్వంవారు, కాంగ్రెసువైఖరిని గమనించి తదనుగుణంగానే తమకార్యసరణిని నిర్ణయించుకొందు రను ఆశను విడువజాలనని గాంధిజీ తెలిపెను.

సిమ్లా, సెప్టెంబరు 30:—

కాంగ్రెసు కోరిన వాక్స్వాతంత్ర్యముగూర్చి మహాత్మ గాంధిగారికిని వైస్రాయిగారికిని జరిగిన ఉత్తరప్రత్యుత్తరములు నేడురాత్రి పత్రికలపక్షమున వార్థం ప్రకటించబడినవి.

నేటి తేదీతో వైస్రాయిగారు యిట్లు వ్రాసిరి.

ప్రియమైన గాంధిగారికి:— 27, 30 తేదీలందు మనము సంభాషించుటకు గల కారణములను క్లుప్తంగా వ్రాతమూలముగ తెలియజేయుట మంచిదని భావించుచున్నాను.

ఇటీవల అ. భా. కాం సంఘం గావించిన తీర్మానంవలన ఏర్పడిన పరిస్థితులనుగూర్చి, కాంగ్రెసునకు మార్గదర్శకుడుగనే కాక, మిత్రుడుగనూడ నాతో చర్చించుటకు అభిలషించుచున్నట్లు అవకాశమివ్వవలెననికోరుచు మీరు సెప్టెంబరు 18 వ తేదిన వ్రాసియున్నారు. మీతో అన్నివిషయాలు చర్చించుటకు నేను సిద్ధముగా నుంటినని వేరుగా చెప్పనక్కరలేదు. ఇపుడు మనము రెండుసారులు సమావేశమయి చర్చించియుంటిమి.

ఈ చర్చలందు ప్రస్తుత పరిస్థితులను, ముఖ్యంగా యుద్ధ సమయములో వాక్స్వాతంత్ర్యముగూర్చి సుముఖంగా చర్చించియుంటిమి. మీరు యుద్ధంకొనసాగించుటయందు రాజుగారి ప్రభుత్వమునకు ఎట్టి యిక్కట్టులు కలిగించకుండుటకే మనఃపూర్వక ఉద్దేశించితినని తెల్పుచు, కాంగ్రెసు మహాసభయు, ప్రజలును అహింసా సిద్ధాంతము తప్పకుండా, యుద్ధంగూర్చి తమ అభిప్రాయములను ప్రకటించుటకు స్వేచ్ఛ కల్గియుండుట అత్యవసరమని మీరు స్పష్టముగ తెలిపియున్నారు. యుద్ధంలో పాల్గొనుటకు మన సొప్పని వానిగూర్చి ఇంగ్లాండులో ఏమి చేయుచున్నారో నేను తెలిపియుంటిని. అంతరాత్మ ఒప్పనటువంటి వారు సైన్యంలో చేరవలసిన విధి నుండి తప్పించబడిరి. వారు బహిరంగంగా తమ విశ్వాసమును ప్రకటించుటకు పిలాసంగబడినను, ఇతరులను తమ మార్గమునకు త్రిప్పుకొనుటకు ప్రోత్సాహం చేయుటకుగాని, సైనికులు మందుగుండు కర్మాగారములందలి పనివారలను తమ పనులు మానవలెనని ప్రోత్సహించుటగాని వీలు లేదు. అట్టి నియమము లుండిన ఇండియాలో చాలదనియు, ఇండియాలో పరిస్థితులు వేరనియు, కావున ఇండియాలో యుద్ధానికి పూర్తిగా ప్రతికూలురైన వారును, ఇండియా యుద్ధంలో పాల్గొనుట మాత్రం కూడదన్నవారికి తమ అభిప్రాయములను ప్రకటించుకొనుటకు స్వాతంత్ర్యం ఉండి, తీరాలని మీరు స్పష్టంగా నాతో చెప్పితిరి. యుద్ధంపనులందు నిమగ్నులయిన పనివారికి అపనులు మానవలెనని మీరు స్వయంగా బోధచేయవంటూ, కాంగ్రెసు సభ్యులుగాని, కాంగ్రెసేతరులుగాని రక్తపాత సహితమును యీ యుద్ధమునందు ఇండియా పాల్గొనుటకు తోడ్పడు కార్యములందు పేటియందు కల్పించుకొనరాదని ప్రజలకు ప్రచారముచేయుటకు అవకాశ ముండితీరాలని మీరంటున్నారు.

మీ వాదమును నేను అతిశ్రద్ధగ వింటిని. మన మావిషయం సమగ్రంగా శ్రద్ధగా విచారించితిమి. మీరు సూచించినట్టి కార్యము ఇండియాయొక్క యుద్ధప్రయత్నం నిషేధించుటయే గాక, మీకు యిష్టంలేదని చెప్పిన బ్రిటిషు ప్రభుత్వమువారి యుద్ధప్రయత్నములకు నిరోధం కల్గించుటకూడ అగునని, నేను భావించుచున్నాను. యుద్ధం యింత తీవ్రరూపం దాల్చిన యీసమయంలో, మీరు కోరినంత విశాలమగు వాక్స్వాతంత్ర్యం ఒసంగి యుద్ధప్రయత్నములకు నిరోధం కలిగించుట ఇండియాకే శ్రేయస్కరం కాదు గావున, అనుమతించుటకు వీలులేదని చెప్పుట నావిధిగా భావించుచున్నాను.

మీ ప్రియతముడు,

(సం.) లిన్‌లిత్‌గో

* * *

గాంధిగారి జవాబు

ప్రియమైన లినులిత్‌గో ప్రభువుగారికి నేటి మీలేఖ అందినది. కాంగ్రెసు వైఖరి మీకు నేట్లు తెలియజేసితినో చక్కగ అందు తెలుపబడినది.

తమ ప్రసక్తి లేకుండా ప్రారంభింపబడిన యుద్ధంలో, తాము ఏ సామ్రాజ్యాధికారముచే హింసింపబడుచున్నారో ఆ సామ్రాజ్యాధికార రక్షణకుద్దేశింపబడిన యుద్ధంలో, తోడ్పడుటకు అంతరాత్మ అంగీకరించనటువంటి కాంగ్రెసు వారిని లేక కాంగ్రెసేతరులను సంతృప్తిపరచే కనీస ధర్మమును నిర్వహించవలసిన కాంగ్రెసు బాధ్యతను ప్రభుత్వంవారు గుర్తించలేకుండుట నాకు చాల విచారకరముగ నున్నది. యుద్ధం నిరోధించుటయందు నా అంతరాత్మ ఎట్లు నన్నుప్రోత్సహించుచున్నదో వారికిని అట్టి అంతరాత్మ ప్రోత్సాహమే యుండును. వారికి లేని ఆత్మ ప్రభోధానుసరణ స్వాతంత్ర్యము నేను కోరను.

నేను మన ప్రసంగంలో చెప్పినట్లుగ నాజీ విజయమునకు బ్రిటిషువారెంత ప్రతికూలంలో కాంగ్రెసు కూడ అంత ప్రతికూలమే. అట్లని కాంగ్రెసువారిని యుద్ధంలో పాల్గొనుమనుట భావ్యంకాదు. ఇండియా అంతా తనంత తానే



యుద్ధప్రయత్నములందు పాల్గొనుటకు తోడ్పడుచున్నదని మీరును, ఇండియా మంత్రియు ప్రకటించి యున్నందున, ఇండియాలో అత్యధిక సంఖ్యాకులు ఇందు శ్రద్ధకలిగి యుండలేదని స్పష్టపరచుట అవసరము. నాజీత్వమునకు ఇండియాను పాలించుచున్న డబులు నిరంకుశాధికారమునకు వ్యత్యాసం వారికగపడలేదు. ఇండియాయొక్క ప్రత్యేక పరిస్థితులను సమీపించి సంగవలసి యుండిన స్వేచ్ఛకొంగి యుండినచో, ఐచ్ఛికముగా రావలసిన సహాయమునే ఇండియానుండి బడయుదున్నామని బ్రిటిషు ప్రభుత్వమువారు చెప్పకొనుటకు వీలుండేది. యుద్ధం కావలన్న పార్టీయు, యుద్ధమూడవన్న పార్టీయు ఒకే స్థాయిలోనుండి, ఉభయులు దౌర్జన్యరహితంగా పనిచేయ గల్గియుందురు.

మీ లేఖలో కడపటి పేరాయందు సూచించిన విషయంగూర్చి నే చెప్పవ దేమనగా నేను బ్రిటిషుప్రభుత్వమునకు చిక్కులను ప్రతిబంధకములను కల్పించకూడదని తలంచితిని కాని బ్రిటిషువారికి చిక్కులను కల్పించకుండు నిమిత్తమై స్వార్థమును గూడ త్యజించి ఆత్మనిగ్రహనము నొనర్చుకొనుట నా యుద్దేశముకాదు. దీని తాత్పర్య మేమనగా జాతీయ వాంఛితములకు సంబంధించినయుద్యమములన్నింటిని నిలిపివేయుట నా యుద్దేశముకాదు. భారతదేశమును శాంత్యభిలాషగల దేశముగ చేయుటయే జాతీయోద్యమము యొక్క సంకల్పము. ఇట్టి భారతదేశము యుద్ధంలో పాల్గొనుటవల్ల ఎవరికిని అనగా ఇంగ్లాండునకు గూడ మేలౌనగూర్చజాలదు. భారతదేశము తన యభీష్టానుసారంగా వర్తించుటకు స్వేచ్ఛ యొసంగబడిన యెడల అనగా వాక్స్వాతంత్ర్యము కలిగియున్నయెడల బ్రిటిషువారికి అన్నియును అనుకూలించునటులగ భారతదేశము పరిస్థితులను మార్చగలిగియుండెడిది. బ్రిటిషువారికి లభించెడి పేరుప్రతిష్ఠలవల్ల గౌరవబలమువల్ల నిజమయిన స్వాతంత్ర్యము లభించియుండెడిది. ఇప్పటికిని కాంగ్రెసువారు బ్రిటిషు గవర్నమెంటుకు యీ యుద్ధప్రయత్నములలో ప్రతిబంధకములను కల్పించుటకు యిచ్ఛగించుటలేదని యే వేరొకసారి నొక్కివక్కాణింపవలసియున్నది. కాని యీ ధోరణిలో కాంగ్రెసు ప్రవర్తించుటయే గొప్పపరమహంసక్రియగా భావించి, కాంగ్రెసు మహాసభ యీ ప్రపంచ సందిగ్ధావస్థలో తన మూలసిద్ధాంతమును విడనాడుకొనుట అసంభవము. కాంగ్రెసు నేటికి అంతరించవలసిన కాల మాసన్నమయినయెడల, యీమహాసభ తన మూల సిద్ధాంతమునే లోకమునకు మరొకమారు వెల్లడిచేయును. ఆత్మత్యాగము నొనర్పగలదు. వాక్స్వాతంత్ర్యమను ఒక్కవిషయంలో మన కుభయులకును అభిప్రాయములు కలియకపోవుట చాల గొప్ప దురదృష్టం. అట్లయినప్పటికిని కాంగ్రెసు అవలంబించిన ధోరణి దృష్టిని అనుసరించుచు ప్రభుత్వమువారుగూడ తమ కార్యసరణిని నిర్ణయించుట సుసాధ్యమను ఆశను నేను విడనాడజాలను.

మన ప్రసంగమునందు వచ్చిన యితర విషయముల గూర్చి గూడ యిపుడు పేర్కొన నిష్టమున్నను లేఖ పెద్దదగునని విరమించుచున్నాను. వీలయినంతత్వరలో బహిరంగప్రకటన గావించెదను.

నా దీర్ఘవాదమును ప్రకటనను శాంతముగ ఓర్పుతో విన్నందుకు, అతిమర్యాదగ నన్ను గౌరవించినందుకు నేను కృతజ్ఞత తెల్పుచున్నాను.

ప్రస్తుతం యీ క్షణానికి మనమార్గాలు వేరుపడుచున్నా మనం సెలవు గైకొనుచున్నపుడు మీ రన్నట్లుగా మన స్వాంతమైత్రి యీయెడ బాటుకష్టమును భరింపసుసాధ్యం చేయగలదు.

ఇదివర కనుకున్నట్లుగ మన లేఖలను ప్రకటనార్థం పత్రికల కంపుచున్నాను.

భవదీయమిత్రుడు,

(సం) ఎం. కె. గాంధి.

మహాత్ముడు సిమ్లానుండి తిరిగివచ్చుట

భవిష్యత్కర్తవ్యమును గురించి ప్రశ్నలు

"భగవంతుని దివ్యజ్యోతియే మనకు మార్గదర్శి"

సిమ్లా, సెప్టెంబరు 30:—

గాంధిమహాత్ముడు నేడుమధ్యాహ్నం 2 గం. 30 నిలకు తను బసయగు "మేనరు"నుండి రాజప్రతినిధిగారి భవనమునకు ప్రయాణమై వెళ్లిరి. మహాత్ముడు నేడు మధ్యాహ్నం 12 గంటలసమానదీక్షను విరమించిరి.

రాజప్రతినిధితో మహాత్ముని నేటి రెండవ సంభాషణ 1 గం 45 నిలుపట్టినది. సాయంత్రం 4 గం॥ 30 నిలకు ముగిసెను.

మహాత్ముడు, సాయంత్రం 5 గంటలకు, రాజప్రతినిధిభవనమునుండి 'మేనరు'నకు తిరిగి నడిచి వచ్చిరి.

"ఓపిక పట్టండి"

వెంటనే పత్రికావిలేఖరులు అనేకులు మహాత్ముని సమీపించి, జరిగిన విషయములను రించి ఏమైన దెలిపెదరాయని ప్రశ్నింపగా, నవ్వుచూ "కొంచెం ఓపికపట్టండి" అని ప్రత్యుత్తర మొసగెను.

మహాత్ముడు మేనరునకు తిరిగివచ్చినపిదప, రాజప్రతినిధిభవనమునుండి మహాత్మునకు రెండు

కాంగ్రెసు వర్కింగుకమిటీ

11 వ తేదీ అత్యవసర సమావేశం

బొంబయి, అక్టోబరు 1:—

గాంధి - వైస్రాయి సంభాషణల ఫలితంగా యేర్పడ్డ పరిస్థితినిసరించి ఆలోచించటానికి కాంగ్రెసు వర్కింగుకమిటీవారు అక్టోబరు 11 వ తేదీ అత్యావసరంగా సమావేశమగునని తెలియుచున్నది. (ఆ. ప్రె.)

జాబులను తెచ్చిఇచ్చిరి: రెండవజాబు మొదటి తరువాత 45 నిలకు వచ్చెను.

పిమ్మట - వేరేపనిమీద నీనగరమునకు వచ్చియున్న సర్ విన్స్టన్ చర్చిల్‌గారు మహాత్ముని తో కొంతసేపు సంభాషించిరి.

"భగవంతుని దివ్యజ్యోతియే మనకు మార్గదర్శి"

సిమ్లా, సెప్టెంబరు 30:—

మహాత్ముడు సిమ్లానుండి బయలుదేరుటకు పూర్వము పత్రికావిలేఖరులు కొందరు వారిని సమీపించి, "ఇకమీ దవలంబింపదలచిన కార్యక్రమ మేమి?" అని ప్రశ్నించిరి.

మహాత్ముడు నవ్వుచు "భగవంతునికే తెలియాలి" అన్నాడు. తరువాత కొంతసేపు ఆలోచనానిమిత్తమై యుండి "భగవంతుని దివ్యజ్యోతియే మనకు మార్గదర్శి" అని పల్కెను.

మరియొక ప్రశ్నకు సమాధాన మొసగుచు, కొలదిరోజులలోనే, అఖిలభారత కాంగ్రెసు కార్యవర్గము సమావేశపరుపబడునని మహాత్ముడు దెలిపెను.

"కాంగ్రెసు నశించిపోవుటయే తప్ప మరియొకత్రోవ లేకుండ జేయబడినయెడల తన సందేశమును ప్రపంచమునకు ప్రకటించి ప్రచారమొనర్చుచు ప్రాణములు వదలుటయే యుత్తమ పద్ధతి." అని మహాత్ముడు తన జాబులో వ్రాసియుండెను. కాని ఈ వాక్యములలో సూచింపబడినపద్ధతిలో చర్య దీసుకొనుటకు మహాత్ముడు తొందరపడి యెట్టి చర్యను తీసుకొనడనియు, ఏచర్యనైనను, కాంగ్రెసు కార్యవర్గసభ్యులందరితోడను బాగుగ దీర్ఘముగ నాలోచించియే దీసుకొననియు మహాత్ముని బాగుగ నెరిగిన వారు దెలుపుచున్నారు. (ఆ. ప్రె)

ఢిల్లీకి ప్రయాణం

గాంధిమహాత్ముడు, వారితో వచ్చినవారు, రాత్రి 9 గంటల తరువాత, మోటారుకారులో, ఢిల్లీకి ప్రయాణమై వెళ్లిరి.

గాంధిజీ ఢిల్లీ చేరుట

శ్రీ భూలాభాయి, కృపాలినీగార్లతో దీర్ఘసంభాషణలు

న్యూఢిల్లీ, అక్టోబరు 1:—

గాంధిమహాత్ముడు నేటిఉదయం పెందలకడనే కారులో సిమ్లానుంచి ఢిల్లీకి చేరిరి. అనంతరం బిర్లాభవనంలో శ్రీయుతులు భూలాభాయిదేశాయి, ఆచార్య కృపాలినీగార్లతో దీర్ఘకాలము సంభాషించిరి.

ఇచ్చటనుండియే కాంగ్రెసుఅధ్యక్షులు మౌలానాఅబుల్‌కలాంఆజదుగారితో ట్రంకుటెలిఫోను మైమాట్లాడి వారిచేజరుగబోవు కాంగ్రెసువర్కింగుకమిటి సమావేశముయొక్క స్థలమును తేదియును నిర్ణయింపింతురు.

సాయంత్రం గ్రాండు ట్రంకుఎక్స్‌ప్రెసులో గాంధిగారు వార్ధాకు బయలుదేరెదరని నిశ్చయమైనది. గాంధిజయంతి ఉత్సవముల సందర్భమున ఇచ్చట హరిజన కాలనీలో జరుగుసభలో పాల్గొందురు. (యు. ప్రె.)

జపాను - ఆక్సిసురాజ్యాల సంధి:

అమెరికాలో భిన్నాభిప్రాయములు

ఎన్నికలవరకు నిర్ణయించకుండుట మంచిది

బర్మారస్తాను బ్రిటను తెరవగలదను ఆశ

అమెరికను నావికుని జపానీయులు తన్నుట

వాషింగ్టను, అక్టోబరు 1:—

ఆక్సిసు - జపాను సంధి జరిగినతర్వాత అమెరికా భవిష్యద్వైఖరి ఎలాగుండవలెనన్న విషయమున స్టేటుశాఖలో కొంత భిన్నాభిప్రాయములున్నవి. క్లెవిలాండులో ఉపన్యసిస్తూ జపానుతో శాంతియుతమైన సమాధానము కుదుర్చుకొనుటకు ఇంకా అవకాశ మున్నదని సన్నుగుపెల్సుగా రన్నా, అవియయమున అభివృద్ధి ఉండగలదని అనుకొనుటలేదు. జపాను అమెరికను హక్కులు క్షేమములను తృణీకరించుచునే ఉండగలదని అనుకొనుచున్నారు.

అలాంటప్పుడు, ముందుగా ఏమాట చెప్పగూడదని పూర్వపుపద్ధతి యునైటెడు స్టేట్సు మానివేసి, బర్మారస్తాను బ్రిటను తిరిగి తెరచి, అందువల్ల బ్రిటిషురాజ్యముపై జపానుదండెత్తుట సంధించినట్లయిన, పట్టిమాటలతో ఆధిక్షేపణతో చెప్పుచూ యునైటెడుస్టేట్సుస్పష్టంచేయాలని కొంతమంది ఉద్యోగులు అభిప్రాయపడుతున్నారు.

రాజకీయదృష్టితో చూస్తే, పరిస్థితులు మరీ చండాలమయి లేకప్ప, జరుగనున్న ఎన్నికలవరకు వేచియుండుటమేలని కొందరంటున్నారు.

స్పష్టమైన విధానాలు సూచించవలసిన సమయం వచ్చినప్పుడు ఆస్ట్రేలియా, చైనాతో సంప్రదింపులు జరుగును.

బర్మారస్తానిషయమున అమెరికా అభిప్రాయం మారలేదు

బ్రిటను బర్మారస్తాను తిరిగి తెరుచుననుటకు ఎక్కువ సూచన లున్నట్లు ఇక్కడ నమ్ముతున్నారు. అలా జరిగితే యునైటెడుస్టేట్సు హర్షిస్తుందా, అని పత్రికాసమాలోచనసభలో ఒకప్రశ్నకు సమాధానమిస్తూ, రస్తామూయుటకు ప్రభుత్వ అక్షేపిస్తూన్నదని జాలైలో చెప్పివాయుగనా, అప్పటివుండి యునైటెడు స్టేట్సు అభిప్రాయంలో మార్పేమీ లేదు, అని కార్డెలు హాల్లుగారన్నారు.

గతివారం చైనాకు అమెరికా 2½ కోట్ల డాలర్ల అప్పుఇచ్చుట ఆ రస్తా తిరిగి తెరువబడునసేమాటమీదనే ఇచ్చింది కాబోలునని తర్కించుకొంటున్నారు.

పత్రికల సలహాలు

"మేము ఉదాసీనంగా ఉండజాలము" అని శీర్షికతో సంపాదకీయవ్యాసము వ్రాస్తూ, న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను ఇట్లనుచున్నది:-

"ఇట్టి అఘాతమైన సవాలుకు యునైటెడు స్టేట్సు లొంగిపోయినా, లేక తగిన చర్య తీసుకొనకుండ సాగనిచ్చినా, తక్కిన అనేక వాటి వలెనే మన ప్రజాస్వామ్యము కూడా ఇష్టము తలవంచుకొని తన గోతిని తానే త్రవ్వుకొనుచున్నదని ప్రపంచానికి ప్రకటించినట్లవుతుంది. బ్రిటను నిలచి ఉండాలి. మారప్రాచ్యమున క్రమముండాలి, అమెరికాలు భద్రంగా ఉండాలి అనే వాటిపై 8 రాజ్యాలు మన శ్రద్ధను తీవ్రపరచినవి. తగిన అన్ని విధాల ఈ మూడు సంగతులకు బలము చేకూర్చవలెను. ఈప్రకటన జరిగిన తర్వాత, జపాను ఆయనపరిక్రమలకు మనం పూర్వంవలెనే సహాయం చేస్తూ ఉంటామని జపాను అనుకొనజాలదు. బ్రిటనుకు మన సహాయము తగ్గిస్తామని జర్మనీ అనుకోకూడదు."

రస్యాతో సంబంధములు బాగుపరుచుకొనవలసినదని న్యూయార్కు డెయిలీ న్యూసు పత్రిక వ్రాయుచున్నది.

అమెరికా నావికుని జపాను పోలీసులు తన్నుట

షాంగై, అక్టోబరు 1:—

యునైటెడు స్టేట్సు పతాకనావ "ఆగస్టా" నావకు చెందిన అమెరికను నావికుని ఒకనిని జపాను పోలీసులు సెప్టెంబరు 28 న నిర్బంధించి తన్నినారని ఇవాళ బయటపెట్టబడినది. దూరప్రాచ్యమున యునైటెడు స్టేట్సు సర్వనేవానిడ్మిరలు హాట్టగారు ఈ సంఘటన గురించి అమెరికా ఉద్యోగులతో చాలా దీర్ఘంగా సంప్రదించారు.

అంతర్జాతీయ ప్రాంతపు వీధిమీద ఆ నావికుని పట్టుకొని, ఆభాగములోని పోలీసు కాణాకు వానిని తీసుకొని వెళ్ళారని నీ, అక్కడ తన్నినారనినీ, అమెరికనులు చెప్పుచున్నారు.

"ఆగస్టా" లోని ఉద్యోగులు జోక్యముపుచ్చుకొనిన మీదటనే ఆ నావికుని వదిలారు.

ఆస్ట్రేలియాకు యుద్ధనావలు పంపబడునా?

వాషింగ్టను, అక్టోబరు 1:—

ఆస్ట్రేలియాకు, న్యూజిలాండుకు యుద్ధనావలను "సద్భావయాత్ర"మీద పంపవలె ననియునైటెడు స్టేట్సు ఉద్దేశించినదా యని కార్డెలు హల్లుగారిని ఇవాళ అడుగగా, అందుగురించి స్పష్టమైన సూచన లేవీచేయబడలేదని ఆయన సెప్పాడు దూరప్రాచ్యపరిస్థితిగురించి బ్రిటనుతో సామాన్య చర్చ పరస్పరాభిప్రాయము తెలుసుకొనుట జరుగుచున్నది.

గాంధీజయంతి

28-9-40 నుండి
10-10-40 వరకు

చరఖాసంఘం ఆంధ్రశాఖవారి విజ్ఞప్తి

శ్లో. నత్వహం కామయేరాజ్యం
న స్వర్గం నపునర్భవమ్,
కామయే దుఃఖతప్తానాం
ప్రాణినా మార్తినాశనమ్.

శ్లో. అన్నవస్త్ర విహీనానాం
కోగతిః పురుషోత్తమ,
తానహం రాట్నయాసేన
ఉద్ధరిష్యామి భారత.
(గాంధీ భరతపుత్ర సంవాదము)

* * *

"The God of Sacrifice took a fancy for human form and Mr. Gandhi was born." —Ravindranath Tagore.

"Gandhi is the full man the Purna Purusha of the Upanishads whom it is a privilege to know and blessing to word with."

* * *

రాట్నమే మన మోక్షసాధనము

"మీరు నన్నే నాయకునిగా నుండమనే యెడల, మీరు రాట్నమును గూర్చి శ్రద్ధవహించవలెను. ఇరువది సంవత్సరముల అనుభవమును బట్టి రాట్నమే మన మోక్షసాధనమని నాకు నిశ్చయమైనది. కాంగ్రెసువాదులు రాట్నమును గూర్చి శ్రద్ధవహించలేదని తెలిసియే నేను కాంగ్రెసు సభ్యత్వము గూడ వదులుకొంటిని."

"చరఖాసందేశము దేశమంతటను వ్యాపించిన గాని, మన మెంత ప్రయత్నము చేసినను ముందు కార్యక్రమమునకు సిద్ధముగా నున్నామని చెప్పలేము."

మో. క. గాంధి

* * *

విజ్ఞప్తి

స్వస్తిశ్రీ విక్రమనామ సంవత్సర భాద్రపద బ 12 శనివారము (28-9-40) మొదలు ఆశ్వయుజ శు 10 గురువారము (10-10-40) వరకు అ. భా. చ. సంఘము (ఆంధ్రశాఖ) తరపున శ్రీ గాంధిమహాత్ముని 71 వ జన్మ దినోత్సవములు జరుపుటకు నిశ్చయింప బడినది. లోకోత్తర పురుషుడగు గాంధిమహాత్ము డవతరించిన దినము పవిత్రదినము, భావి భాగ్యోదయ సూచకమగు సుదినము.

లోకమంతటను దైవీ సంపత్తు అడుగంటి ఆసురసంపత్తి ప్రబలమైనది. ఎచ్చట చూచినను కామక్రోధ లోభములు నిరాటంకముగ చెలరేగుచున్నవి. మారణ శస్త్రులు తాండవించుచున్నవి. యుద్ధజ్వాలలు దేశ దేశములకు వ్యాపించుచున్నవి. మాత్స్య న్యాయముగ చిన్న చిన్న రాజ్యములు పెద్దపెద్ద రాజ్యములకు బలియగుచున్నవి.

ఇక మన భారత దేశమున్నో సైతికముగను, రాజకీయముగను ఆర్థికముగను దాస్య శృంఖలములలో దగుల్గొనియున్నది. పాశ్చాత్య నాగరకతా సంసర్గము వలనను, పాశ్చాత్య సభ్యతాను కరణము వలనను, మన జాతీయ జీవనమంతయు కలుషితమై పట్టణములలోను నగరములలోను కేంద్రీకృతమగుచున్నది. గ్రామ సౌభాగ్యము పోయినవి. జన పదంబులు శిథిలములైనవి. ధనము సహజముగ పట్టణములనుండి గ్రామములకు పోవలసి యుండగా నేమి పాపమోగాని గ్రామస్థుల ధనమంతయు పట్టణములకును అద్వారా విదేశములకును ప్రవహించుచున్నది. స్వధర్మానుష్ఠానము, స్వావలంబనము, స్వాతంత్ర్యము క్షీణించినవి. పరధర్మానుష్ఠానము, పరావలంబనము, పారతంత్ర్యము ప్రబలినవి. వేయేల, ధర్మగ్లాని సంభవించినది.

ఇట్టి సంకట సమయములలో ధర్మసంస్థాపనార్థము మహాపురుషు లవతరింతురు. అనంతశాల శక్తి యట్టి యుగపురుషులయందు నూతన విలాసములతో మూర్తీభవించి, ఆయాకాలములకు నూతనోత్తేజ మొసగుచుండును కావున యుగపురుషు లవతరించిన దినము లత్యంత పవిత్రములయినవి. ఏటేట వారి జయంత్యుత్సవములు జరుపుట భారతీయ సంప్రదాయము. అందువలననే మనము ప్రతివత్సరము భారత దేశోద్ధర్త, లోకకల్యాణ సంధాయియగు శ్రీ గాంధిమహాత్ముని జన్మదినోత్సవములు సలుపుచున్నాము.

బ్రాహ్మణక్షత్రియులు, సత్యాహింసలు మూర్తీభవించెనో యనునట్లు గాంధిమహాత్ము డవతరించి, నూతనాదర్శములను నూతనవిధానములను జూపుచున్నాడు. నిర్మాణములేని యాదర్శము వ్యర్థము. ఆదర్శములేని నిర్మాణ మసంభవము. ఆదర్శమును అనుష్ఠానమును సమన్వయము చేయుటయందే గాంధిమహాత్ముని వారి కర్మకౌశలమును గోచరించును.

దేశమంతయు ముఖ్యముగా కాంగ్రెసు భక్తులందఱు నిర్మాణకార్యనిర్వహణదీక్ష వహించవలెనని మహాత్ము డాదేశించుచున్నాడు. ఖద్దరు దీక్ష, మద్యపాననిషేధము, అస్పృశ్యతా నివారణము, హిందూ మహమ్మదీయైక్యత-మున్నగు నిర్మాణకార్యక్రమమే స్వరాజ్యసంపాదనమును భావిభారత భాగ్యోదయమునకును పునాదిగా నుండవలసి యున్నదని మహాత్ముడు కాంగ్రెసు నాయకత్వము వహించినప్పటి నుండి యుక్తక్షణము తో బలుకుచున్నాడు. గాంధిమహాత్ముడు ఖద్దరు వ్యాప్తి మున్నగు నిర్మాణకార్యములద్వారా గ్రామజీవనములో శాంతిని, పుష్టిని, తుష్టిని ప్రతిష్ఠింప నుద్యమించినాడు. మహాత్ముని నిర్మాణకార్యక్రమఫలితముగా నేవ్యక్తికావ్యక్తి, ఏజాతికాజాతి, ఏసంఘమునకాసంఘము, ఏప్రాంతమునకాప్రాంతము తమకను ప్రత్యేకతను నిలుపుకొనుచునే ప్రజాసామ్యసౌష్టవమునకు దోడ్పడుచున్నవి. ఖద్దరుద్యమమువలన వ్యష్టిసమష్టుల యపూర్వసమ్మేళనము సాధ్యమగుచున్నది. ఏకత్వములో నానాత్వము, నానాత్వములో నేకత్వము గోచరించుచున్నవి.

ఆర్థిక ప్రపంచములో గాంధిమహాత్ముడు 2 నూతనాదర్శములను జూపుచున్నాడు. చేతిపనుల పరమప్రయోజన మొకటి, రాటపుపందేశమునందలి పరమార్థ మింకొకటి. ఈ రెండాదర్శములను నెరవేర్చుటకే గాంధిమహాత్ముడు అఖిల భారత గ్రామోద్యోగ సంఘమును అఖిలభారత చరఖా సంఘమును స్థాపించెను. మహాత్ముని యాజమాన్యమున నవి శుక్లపక్ష చంద్రునివలె దినదినాభివృద్ధిగాంచుచున్నవి.

గ్రామ పరిశ్రమలనుద్ధరించిన చేతిపనులకు ప్రోత్సాహము గలుగును. అందువలన పాశ్చాత్య పారిశ్రామిక పద్ధతులవలన గలిగిన దుష్ఫలితము లంతరించును. గ్రామసౌభాగ్యము సర్వతోముఖ వికాసము గాంచును. గ్రామపరిశ్రమ లభివృద్ధిగాంచిన కొలదియు పరదేశములకు పోవు ధనప్రవాహ మాగిపోయి, దేశైశ్వర్యము వృద్ధిగాంచును.

గాంధిమహాత్ముని రాట్నపు సందేశము మహోత్కృష్ట విషయములను బోధించుచున్నది. లోకశాంతికి పరమసాధనములయిన సత్యాహింసలకు రాట్నము చిహ్నముగానున్నవి. కామక్రోధ లోభప్రేరితములై సర్వానర్థములకు హేతువులైన యుద్ధముల నంతరింపజేయగల మహిమ రాట్నమునందుగలదు. రాటము పరధర్మమునకు పొల్పడిన భారతీయులకు 'స్వదేశీ' రూపమున స్వధర్మానుష్ఠానమును గలుపుచున్నది. దాస్యబద్ధమైన భారతదేశమునకు దాస్యవిమోచన సాధనమును జూపుచున్నది.

మఱియు గ్రామపరిశ్ర మాగ్రహమండలిలో ఖద్దరు పరిశ్రమ సూర్యగ్రహమువంటిదని మహాత్ముని యభిప్రాయము. కావున ఖద్దరు గ్రామపరిశ్రమల కన్నిటికి నుపలక్షణమైయున్నది. నిరుద్యోగులకు కర్షకులకు గొంతియదనపు టాదాయమును సమకూర్చునట్టి ముఖ్య గ్రామ పరిశ్రమ ఖద్దరే. రాజకీయార్థిక స్వాతంత్ర్యములులేని మన దేశములో ఖద్దరే పనిలేనివారి కీయగల పారితోషికము. కార్మికులాకములకు ఖద్దరు కడుపునిండించెడు సంతర్పణముగాని కడుపునిండని దినపత్తెముగాదు. ఎండకన్నెరుగని ఘోషాస్త్రీలకు గూడ గౌరవ జీవనమొసంగునది ఖద్దరుగాక మఱెద్దిగలదు? కడకు ఖద్దరొక్కటియే గొప్ప మిల్లుపరిశ్రమలతో పోటీచేయగల గృహపరిశ్రమ. ఖద్దరునందిట్టి యత్తమ ప్రయోజనము లుండుటం జేతనే ఖద్దరు సర్వవ్యాప్తము గావలెనని మహాత్ముడాశించుచున్నాడు. వారి ఆర్థికక్షోభల నంతరింపజేయుటకు రాట్నపరిశ్రమ ముఖ్యసాధనము. పలువురు కపయోగించు ద్రవ్యము కొలదిమందికి సంక్రమించు పద్ధతులవలన నార్థికక్షోభలు సంభవించుచున్నవి. ఈ దుష్పరిణామమునకు మిల్లులే కారణము. కావున మిల్లు వస్త్రములను విసర్జించి ఖద్దరు ధరించుట మనవిధియైయున్నది.

ఖద్దరుద్యమము 'నీవు బ్రతికి యితరులను బ్రతుకనిమ్ము' అను సూత్రముపై నాధారపడియున్నది. అనేక వృత్తులీ పరిశ్రమమీద నాధారపడియున్నవి. వడుకువారు ఏకుడువారు, నేతవారు, చాకళ్లు, రంగారీలు, వడ్రంగులు, శిల్పులు మున్నగు వివిధవృత్తులవారు ఖద్దరువలన జీవించుచున్నారు. మిల్లులధికమయిన కొలదియు నీ వృత్తులు పడిపోవ నారంభించినవి. ఖద్దరుద్యమము ప్రారంభమయినప్పిమ్మట నీ వృత్తులవలన జీవించువారికి మరల జీవనోపాధి గలుగుచున్నది. ఈ సందర్భమున నొక్క విషయము జ్ఞప్తియందుంచుకొనవలసియున్నది. మనము ఖద్దరును పైవచ్చించు ప్రతిరూపాయిలోను ప్రత్తి పండించువానికి రు 0-3-9 పోవుచున్నది. ప్రత్తి విసుకుట, ఏకులు చేయుట, వడుకుట, నేయుట, చమవ చేయుట—ఈ అయిదు వృత్తులవారికి మొత్తము మీద రు 0-11-3 ముట్టుచున్నది. మిగిలిన రు 0-1 0 ఖద్దరమ్మువారికి ముట్టుచున్నది. ఇట్లు రూపాయిలో ప్రతి పైసయు మనదేశీయులగు పేదవారికి ముట్టుచున్నది. ఖద్దరుప్రత్తిలో పాల్గొనువా రందరికి జీవనోపాధి గలుగుచున్నది. ఇక మిల్లుల విషయములో ప్రతిరూపాయికి రు 0-5-0 ప్రత్తికి పోగా, మిగిలిన దానిలో నిడుచుటకు మున్నగు పనులకును, మెషినరీ, మ్యానేజిమెంటు, ఓవర్ హెడ్ చార్జస్, పారుదల మొదలైన ఖర్చులకున్ను రు 0-6-0 పోవుచున్నది. మిగతా రు 0-5-0 కోటీశ్వరులగు పెట్టుబడిదారులకు లాభముక్రింద పోవుచున్నది. దీనినిబట్టి ఖద్దరువలన పేదకార్మికులకు జీవనోపాధి గలుగుచున్నదనియు దేశసౌభాగ్యము వృద్ధి పొందుచున్నదనియు, మిల్లులవలన శ్రమ పేద కార్మికులకును లాభము కోటీశ్వరులగు పెట్టుబడిదారులకును దక్కుచున్నదనియు దీనినిబట్టి గ్రహింపదగును.

ఖద్దరు దీక్షాధారునకు నిరాడంబర జీవనము, ఉన్నతాదర్శము స్వభావసిద్ధముగ నేర్పడును. ఖద్దరు మూలమున పేదలకు భాగ్యవంతులకు సన్నిహితసంబంధ మేర్పడుచున్నది. ఖద్దరు దీక్ష వహించిన భాగ్యవంతులైచ్ఛికముగ దారిద్ర్యవ్రతమును స్వీకరించుచున్నారు. ధనికు లిట్లు విన్నములైనకొలదియు వారిమనంబు లుత్తమభావ ప్రపంచములో విహరించుచుండును. కావున వారికి గొప్ప యాదర్శములవడుట కవకాశము గలదు.

ఖద్దరు విద్యాసాధనమని మహాత్ముని విశ్వాసము. మహాత్ముడా విశ్వాసముతోనే వర్ధా విద్యా విధాన మేర్పరచెను. చేతిపనులద్వారా విద్య నభ్యసించుట దీని మూలసూత్రము. విద్యార్థులకిట్టి విద్యవలన స్వతంత్రజీవిక నొసంగగలసంస్కార మేర్పడగలదనియు విద్యావిధానములో నొక మహత్తమమైన పరివర్తన మేర్పడగలదనియు నాశించుచున్నాము.

ఖద్దరు నిరుద్యోగి సమస్యను బరిష్కరించును. ప్రజల రచనాశక్తిని క్రయశక్తిని వృద్ధిచేయును. దేశైశ్వర్యమును పెంపొందించును. కావున ఖాదరే విలువగల చవుకవస్తువు; అని గ్రహించవలెను.

శ్రీ గాంధిమహాత్ముడు ప్రప్రథమమున ఖద్దరుద్యమము ప్రారంభించినపుడు వడుకు పని వ్యవసాయమున కుపవృత్తిగ నుద్దేశించెను. ఉద్యమము నానాటికి వృద్ధియైన కొలది మహాత్మునకు నూతనావకాశములు గోచరించెను "వడుకువారి సంఘమై యుండియు వడుకువారికి చాలినంతభృతి లేకపోవుట విపరీతమనియు, శోచనీయ మనియు మహాత్మునకు గోచరించెను. అందువలన మహాత్ము డొక నూతన ఖాదీప్రణాళిక నేర్పరచెను. వడుకువారి జీవన ప్రమాణమును పెంపొందించుట మహాత్ముని నూతన ఖాదీప్రణాళికయొక్క ముఖ్యోద్దేశ్యము. ఇందుకుగాను ఖద్దరు శబ్దమునకు నూతన నిర్వచన మొసంగెను. "చేతితోవడికి చేతితో నేయుటయేగాక, వాడుకగా ఖద్దరు ధరించు కార్మికులకు చరఖాసంఘము వారు నిర్ణయించిన మజూరీ లిచ్చి యుత్పత్తి చేయబడినదై అ. భా. చ. సంఘ పంస్థలలోను వారి ధ్రువపత్రము పొందిన సంస్థలలోను విక్రయింపబడు ఖద్దరే శుద్ధ ఖద్దరని నిర్వచింపబడినది. వారిపురములోను బార్డోలీలోను జరిగిన కాంగ్రెసు కార్యసంఘ సమావేశములలో మహాత్ముని యీఖాదీ నిర్వచనము బలపరుపబడెను.

గాంధిమహాత్ముని ఖద్దరుద్యమాదర్శము లెవ్వియో, ఆయాదర్శముల కనుగుణముగ మహాత్ముడు నిర్మయించిన కార్యవిధాన మెద్దియో, వారి ఖద్దరుద్యమమునం జెట్టి యప్రతిమ ప్రభావము గలదో యింతవఱకు సమగ్రముగ విచారించితిమి. శ్రీ గాంధిమహాత్ముని జన్మదినోత్సవములు సమీపించుచున్నవి. వారి జన్మదినోత్సవ సందర్భమున వారి యాదర్శములయథాశక్తి నెరవేర్చుటయే వారికిమన మర్పింపగల యుత్తమ పారితోషికము. మన యాంధ్రదేశములో 28-9 40 తేదీనుండి గాంధి జయంత్యుత్సవములు ప్రారంభమగును. ఆ పవిత్రసమయమున ఆంధ్ర సోదర సోదరీమణు లందరు శుద్ధఖద్దరును విరివిగా గొనియుత్తమ బంధుమిత్రాదులచే విరివిగా గొనివించియు, ఖద్దరుద్యమమునకుదోడ్పడి, మహాత్మునియాశీర్వాదములకు బాత్రు లయ్యెదరు గాక. జయంతిసందర్భమున జరుగు సూత్రయజ్ఞములో బాల్గొని రాట్నలక్ష్మినుపాసింతురుగాక. మనకర్మధారుండగు గాంధిమహాత్ముడు భారతజాతియోద్యమనౌకను అహింసామార్గమున నడపుటకు మరల చుక్కాని చేపట్టినాడు. మనల ననతికాలములో గమ్యస్థానము చేర్చనున్నాడు. మహాత్ముని 71 జన్మదినోత్సవమయమున వారికి సంపూర్ణాయురారోగ్యములు ప్రసాదించగలందులకు మన మందరము పరమేశ్వరు నారాధింతము. బందరు, 28-9-40.

* * *

అఖిలభారతచరఖాసంఘం ఆంధ్రశాఖ

1939 వ సంవత్సరపు సంగ్రహనివేదిక

అఖిలభారత చరఖాసంఘం ఆంధ్రశాఖ కార్యదర్శి ఇట్లు వ్రాయుచున్నారు:—

ఈశాఖ తరపునను, ధ్రువపత్రిపుసంస్థలలోను, ఈ సంవత్సరములో 610 గ్రామములలో 51 వడుకు కేంద్రములక్రిందను, 49 నేత కేంద్రముల క్రిందను వడుకు నేతపనులు జరిగినవి.

20000 మంది వడుకువారికిని, 1600 మంది నేతవారికిని పని ఇవ్వబడినది. వీరిలో మహమ్మదీయులు, హరిజనులు, హిందువులు, తదితరులు గూడా గలరు. వీరలకు ఈ దిసువ ప్రకారము 210914-0-0 మజూరీల క్రింద పంచిపెట్టబడినది.

గిలకపట్టుటకు, ఏకుటకు	రు	1446 0-0
వడుకుటకు,		92339-0-0
నేతకు		90189-0-0
చలువ, అద్దకములకు		22157-0-0
కుట్టుపనికి		3252-0-0
ఇతరములకు		1531-0-0
	మొత్తము	2,10,914-0-0
తయారైన ఖద్దరు విలువ	రు	4,42,467-0-0
అమ్మకములు	రు	9,97,407-0-0

మద్రాసు గవర్నమెంటువారి ఖద్దరుగ్రాంటు క్రింద ఇంతవరకు అనగా 1937 నుంచి 1939 ఆఖరువరకు గ్రామములలోనివారు పొందిన సహాయము:—

(1) ఖాదీశిక్షణ ఉచితముగా శిక్షణ పొందిన ప్రచారకులు 73

(2) ఏకుటలోను, వడుకుటలోను ఉచితముగా శిక్షణ పొందినవారు 5047

(3) ఉచితముగా పంచిపెట్టబడిన పరికరముల వివరములు:—

(క) ప్రత్తిరాట్నములు	400
(ఖ) వడిచక్రపు రాట్నములు	4.024
(ట) కడుబ్లు	25,432
(త) ఏకుడుకమానులు	6013
(ప) ఆసులు	6,000
(గ) వడిచక్రములు	2,536
(జ) ఇనుపయిరుసులు	1,000
(డ) మరమగ్గాలు	100
(ద) నల్లరంగు గుడ్డ	1,000

ఈ సహాయమువలన వడుకువారు రోజునకు 3 గంటలకాలము పనిచేసినచో రు 0-3-0 లు వరకు గౌరవభృతి సంపాదించుకొనుట కవకాశ మేర్పడినది.

ఆంధ్రదేశ వార్తలు

అవనిగడ్డ

సెప్టెంబరు 29:— అవనిగడ్డ పంచాయితీ బోర్డుమెంబరు ఎన్నిక తాలూకా ఆఫీసులో జరుపబడెను. అందు శ్రీ మాచేపల్లి కృష్ణమూర్తి పర్చూరి పాపయ్యగార్లకు పోటీ జరిగెను పర్చూరి పాపయ్యగారికి 90 ఓట్లును, మాచేపల్లి కృష్ణమూర్తిగారికి 360 ఓట్లును వచ్చినవి. (ఒ. వి.)

పాలకొండ

సెప్టెంబరు 28:— శ్రీ పార్వతీపురము సబ కలెక్టరుగారు పాలకొండతాలూకా తంపటపల్లి విశేషపంచాయితీబోర్డు అధ్యక్షులు శ్రీ అల్లు జిన్నునాయుడుగారు బోర్డుధనమును దుర్వినియోగపరచిరని తేలబడిన కేసునందు విధింపబడిన కోర్టు శిక్ష రూ 999 లు జరీమానాగూర్చి విశాఖపట్నము జిల్లాసెషన్ కోర్టునందు అప్పీలుచేయగా 26 తేదీని శ్రీ జడ్జిగారు విచారణ గావించి దిగువకోర్టు తీర్పును పూర్తిగా రద్దుపరచిరి. (ఒ. క.)

వేలంగి

సెప్టెంబరు 29— టి. యమ్. యమ్. స్కూలు మేనేజిమెంటు తీసుకొనుటకు జిల్లా బోర్డువారు ఏకగ్రీవముగా ఆమోదించారు.

ది 10, 11 తారీఖులలో వేలంగిలో జరిగిన జిల్లా బోర్డు మీటింగులో స్కూలు బోర్డు మేనేజిమెంటు చేయుటకు పదరు స్కూలుక్రింద వున్న 12 ఎకరముల మాగాణి భూమిన్నీ, స్కూలు భవనము ఫర్నిచరు 8 ఎకరముల ఆటస్థలమును యావత్తు సిబ్బందితో సహా తీసుకొనుటకు తీర్మానించారు. పై స్కూలు 40 సం॥ రంల నుంచి మా గ్రామంలో దిగ్విజయంగా జరుగుతూవుంది. (ఒ. వి.)

చెరుకుపల్లి

సెప్టెంబరు 29:— చెరుకుపల్లిఫిర్కా గ్రంథాలయములసభ శ్రీయుత కస్తూరి కుటుంబరావుగారి అధ్యక్షతక్రింద యిచ్చట జరిగెను. చెరుకుపల్లి ఫిర్కాలలో శ్రీ అయ్యంకి వెంకటరమణయ్యగారి యాజమాన్యమున యాత్రజరుపుటకును, ఫిర్కాలో కావూరు, చెరుకుపల్లి, ఆరేపల్లి, పొన్నపల్లి, గూడవల్లి గ్రంథాలయములవార్షికోత్సవములున్నూ రాజోలు, కవగాల గ్రామములలో గ్రంథాలయోద్యమమును గురించి సభలు పుపన్యాసములు జరుపుటకు తీర్మానించిరి.

కోనేటిపురం శ్రీ వేణుగోపాల జాతీయ గ్రంథాలయమునద్ద శ్రీ అల్లమూడి వెంకటసుబ్బారావుగారి అధ్యక్షతను బహిరంగసభ జరిగెను. శ్రీ శనగపల్లి గోపాలరావుగారు గ్రంథాలయోద్యమమును గురించిన్ని పలువురు రాజకీయములనుగురించి పుపన్యసించిరి. గూడవల్లి చెరుకుపల్లి కేంద్రపుపాధ్యాయసంఘసంయుక్తసమావేశము శ్రీ అక్కరాజు రాఘవరావుగారి అధ్యక్షతక్రింద హయ్యరు యెలిమెంటరీ స్కూలులో జరిగెను.

శ్రీ కె. వెంకటరామయ్యగారు కె. కుటుంబరావుగారు కె. దేవానందంగారు పుపన్యసించిరి. (స్వ. వి.)

"గాంధీ జయంతి"

ఆంధ్ర కాంగ్రెసు ప్రచారకసంతి వ్యవహార్త ఆంధ్రరాష్ట్ర జమీందారైతు సంఘాధ్యక్షులు శ్రీ రేబ్బాప్రగడ మందేశ్వరశర్మగారిట్లు వ్రాయుచున్నారు:—

గాంధీజీ ఒక్కడే యిప్పుడుగూడా యీదేశానికి నాయకుడని తిరిగి బుజువయింది. విశ్వశాంతి సంధేరకర్తయు మారణకర్మ మర్మవిరహితమైన మనపూర్ణ స్వరాజ్యయుద్ధానికి తిరిగి సర్వసేనాధిపతినీ అయిన గాంధీజీయొక్క జయంతి దేశీయులు జయప్రదంగా ఈ తరుణము జరుపడంకంటే అత్యుత్తమ ధర్మములేదు.

ముఖ్యముగా కాంగ్రెసు ప్రచారకసోదరులు, రైతుసోదరులు, దీక్షవహించి 1-10-40 లగాయితు అధికంగా నూలువడుకుట, చర్కాసంఘాలను ఏర్పాటుచేయుట, ఖద్దరుఅమ్ముట, ఉత్పత్తి ప్రోత్సహించుట, ప్రాథమికకాంగ్రెసు సభ్యులను చేర్చుట. హరిజనవాడలకువెళ్లి ప్రత్యేకముగా వారి అవసరములను, యోగక్షేమములను తెలిసికొనుట, కాంగ్రెసుకోరే స్వరాజ్యము యొక్క అర్థమును, అట్టి స్వరాజ్యములో కార్మిక, కర్షకులకుండే స్థానమును, అహింసాతత్వమును, ఆర్థిక సమత్వమును, జాతీయ ఐక్యమునుగూర్చి ఉపన్యాసములు, ప్రసంగములు చేయుట మున్నగు కార్యక్రమమును తమ తమ ప్రాంతములలో జరిపించుట మూలంగా జయంతిని విజయవంతము చేయించి నివేదికలు కార్యాలయమునకు పంపగోరెదను.

రేపల్లె

సెప్టెంబరు 29:— నిన్న గ్రామపంచాయితీ బోర్డు అధ్యక్షులు అంతా తాలూకా ఆఫీసులో శ్రీ డిప్యూటీ కలెక్టరుగారి అధ్యక్షతను సమావేశమైనారు. శ్రీ డిప్యూటీ కలెక్టరుగారు కష్టనిష్ఠురములను చెప్పినమీదట యుద్ధవిధికి వచ్చినవారు సుమారు నాల్గులేలపైన చందాలువేసినారు.

* * *

శ్రీ తూనుగుంట్ల షోరురాజుగారి ఇంటి పైకప్పుపెంకులను దీసి బద్దలను, కోసి చోరులు లోన ప్రవేశించి బీరువాలోవున్న నగలపెట్టెను, గుడ్డల మడతలలోని సొమ్ములను సుమారు 4000 లు ఖరీదుగల బంగారువస్తువులను దొంగిలించుకొనిపోయినారు. యీ సందర్భమున కొన్నిచోట్ల సోదాలు జరిగినవి. (స్వ. వి.)

తాడేపల్లిగూడెం

సెప్టెంబరు 29:— శుక్రవారంనాడు బ్రిటను విజయార్థం పెంటపాడు గవర్నమెంటు బ్రయిమరీస్కూలు విద్యార్థులు చేసిన నవరాత్యుత్సవసందర్భమున సుమారు ఎనిమిది వందల బీదల కన్నదానము చేయబడెను.

నిన్న గణపవరం సెంటరు ఎలిమెంటరీపాఠశాలాపాధ్యాయసంఘ సమావేశమున ప్రాథమిక పాఠశాలాభివృద్ధికరమగు విషయాలు పశ్చిమగోదావరిజిల్లా విద్యాశాఖాధికారి జి. వి. శేషయ్యగారు రుపన్యసించిరి. ప్రస్తుత యుద్ధపరిస్థితులు గూర్చి ప్రసంగించిరి. సీనియరు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు ఆఫ్‌స్కూల్సు, తాడేపల్లిగూడెంరేంజి, మండపేటల చేంకటశాస్త్రిగారి యభివందనములతో సభ ముగిసెను. (స్వ. వి.)

మార్కాపురం

సెప్టెంబరు 28:— కంభంతాలూకా రాచర్ల గ్రామమున కర్నూలుజిల్లా కో-ఆపరేటివు సెంట్రల్ బ్యాంకివారి యాజమాన్యమున పంచాయతీదార్లకు కో-ఆపరేటివు సొసైటీలమెంబర్లకు ఈనెల 25, 26 తేదీలలో ప్రౌఢవిద్యాసంస్థలు జరుపబడెను. అందు ప్యాపలివాస్తవ్యులు శ్రీ వి. రంగారెడ్డిగారు సంఘీభావమును గురించి యుపన్యసించిరి.

మార్కాపురంతాలూకా కాంగ్రెస్ ఆఫీసు యొక్క ప్రారంభోత్సవమున్న ఆఫీసు భవనముపై జాతీయపతాక ప్రతిష్ఠాపన 6-10-40 తేదీన జరుపబడును. ఆసమయమునందు ఈ జిల్లాబోర్డు అధ్యక్ష ఉపాధ్యక్షులు, జిల్లాకాంగ్రెస్ సంఘాధ్యక్షులు మొదలైనవారు హాజరగుదురు (స్వ. వి.)

నందిగాము

సెప్టెంబరు 29:—నందిగాము తాలూకాలో కాంగ్రెసు సేవకులందరు గొప్ప ప్రచారమును చేయుచున్నారు. ది 24-9-40 వ తేదీనుంచి హరిజన పక్షాహమును తాలూకాలోని అన్ని సెంటర్లలో జరుపుచున్నారు. శ్రీయుత అనుముల రామగోవిందశర్మ ప్రభృతులు కొణకంచి, బండిపాలెంగ్రామములలోను శ్రీయుత తేపాల బుచ్చిరామశ్రేష్ఠి, సాధు రామకృష్ణయ్య, జయంతిపురం జమీందారు గారు పెనుగంచిప్రోలు, జగ్గయ్యపేట, లింగాల మొదలుగాగల సెంటర్లలో గొప్ప ప్రచారము జేసిరి. శ్రీమతి చాగర్లమూడి హనుమాయమ్మగారు (జిల్లాబోర్డు ఉపాధ్యక్షురాలు), వెంకట్రామయ్యగారు, ముప్పాళ్ళ, కేతవీరునిపాడు, అయితవరం వగైరా సెంటర్లలో కాంగ్రెసు శంఖారావమును మ్రోగించిరి. ముప్పాళ్ళ ఆడపిల్లలస్కూలు టీచరైన శ్రీ మాదిరాజు నరసింహారావుగారిని జిల్లాబోర్డువారు అకారణముగా ట్రాన్స్‌ఫర్ చేసినందులకు తమ అసమ్మతిని సభలో వెల్లడిజేసిరి.

శ్రీ యద్దనపూడి రామబ్రహ్మం చిల్లకల్లు ధర్మవరప్పాడు, తిరుమలగిరి వగైరా గ్రామములలో కాంగ్రెసుప్రచారము విరివిగా జేయుచున్నారు.

నందిగాము తాలూకా కొణకంచి గ్రామములో ది 2-10-40 వ తేదీన గాంధిగారి ఛాయాచిత్రమును పూలరథముతో ముప్పదియారు జతల ఎడ్లచేత కట్టి గొప్ప యుత్సవము జేయ స్థానిక కాంగ్రెసువారులు ప్రయత్నించుచున్నారు.

ఆరోజునే జగ్గయ్యపేటలో ఖద్దరు రాట్నప్రదర్శనముకూడా జరుగును. (స్వ. వి.)

రాజమహేంద్రవరము

సెప్టెంబరు 29:— శ్రీ రాజారావుమోహన్ రాయలవారి 107 వార్షికోత్సవము ది 27-9-40 శుక్రవారము రాజమహేంద్రవరములో జయప్రదముగా జరుపబడెను. నాటి సాయంకాలం, వీరేశలింగ పురమందిరములో, బి. కే. రాయిసతిగారి అధ్యక్షతక్రింద బహిరంగసభ జరిగెను. శ్రీయుతులగు అడిని శంకరరావు, అర్క సోమయాజులు, జయంతి వేంకటనారాయణ, కంభంపాటి రామశాస్త్రి, జయంతి గంగన్నగార్లు రాయలవారి సేవనుగూర్చియు, వారి సందేశమును గురించియు ముచ్చటించిరి.

ఈ సందర్భమున గవర్నమెంటు హయ్యర్ గ్రేడు స్కూలులో కూడ నాడు సభ జరిగెను. ఈ సభకు శ్రీ కంభంపాటి రామశాస్త్రిగారు అధ్యక్షత వహించిరి. శ్రీయుతులగు జనమంచి కామేశ్వరరావు, పిలకా గణపతిశాస్త్రిగార్లు రాయలవారి చరితమును గురించియు, సందేశమును గురించియు ముచ్చటించిరి.

మునిసిపల్ హెల్తు ఆఫీసరు డా॥ కె. రామస్వామిగారు తమ సిబ్బందితోను, రెండవశనివారి బాలభటసంఘము వారితోను, నిన్న ఉదయము మునిసిపల్ ఆఫీసువద్దనుండి బయలుదేరి పట్టణమును పరిశుభ్రముగా నుంచుమని కోరుచు బజారులోని కొట్లవారితోను, తదితరులతోను చెప్పుచు వెళ్లిరి. ఈ సందర్భమున కరపత్రములను కూడ పంచిపెట్టిరి. (స్వ. వి)

గురజాల

సెప్టెంబరు 28:—పల్నాడుతాలూకా కాంగ్రెస్‌సంఘ కార్యనిర్వాహకవర్గ సమావేశం నిన్న సాయంత్రం కాంగ్రెస్‌హాస్‌లో అధ్యక్షులు శ్రీ పుల్లి వెంకట్రామయ్యగారి అధ్యక్షతక్రింద జరుగబడెను.

కీ॥ శే॥ పిల్లలమర్రి ఆంజనేయులుగారి మరణమునకు సానుభూతి వెల్లడించిరి. ప్రతితాలూకా కాంగ్రెసుసభ్యుడు కనీసం రెండువందల మంది సభ్యుల చేర్పుటకున్నూ, సభ్యులెల్లరు గాంధీజయంతి జరుపుటకున్నూ తీర్మానించిరి.

గ్రామకాంగ్రెసు సంఘములను స్థాపించుటకు శ్రీ బొజ్జా అప్పారావాయణరావు, చిరుమామిళ్ల అనంతరామయ్య పుల్లి వెంకట్రామయ్యగార్లకు అధికారమిచ్చుటతో సభాసమాప్తముకాబడెను. (స్వ. వి.)

యేజన్సీ

దుమ్మగూడెం, సెప్టెంబరు 27:— ది 26 తేదీ సాయంత్రం 6 గంటలకు పురమందిరంలో బహిరంగసభ జరిగింది. శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు మహాత్మాగాంధిగారి జన్మదినోత్సవసంఘనంగాజరపవలసిందనీ మహాత్ముని కోరికప్రకారం యువకులందరు దీక్షతో కొండజాతుల గ్రామాదులకు వెళ్లి వారిలో ఖాదీవ్యాప్తి విశేషంగా జరుపుటకు ప్రయత్నంచెయ్యవలసిందనీ గడువులోపల కాంగ్రెసు సభ్యులు విశేషంగా చేరవలసిందనీ కోరిరి. బొంబాయిలో జరిగిన అఖిలభారత కాంగ్రెసు సభ తీర్మానం గురించి విపులంగా మాట్లాడిరి. గోదావరి వరదవల్ల గలిగిన నష్టమును గురించి విచారించిరి. చేటినుండి ఖద్దరు హాకింగు ప్రారంభింప బడినది. శ్రీ కోదండ రామయ్యగారు ప్రస్తుతం ప్రచారమునకై నూగూరు తాలూకాకు వెళ్లుచున్నారు. (ఒ. వి.)

మదనపల్లి

సెప్టెంబరు 27:—మదనపల్లి క్రైస్తవసంఘము, 1865 సంవత్సరమున కీ. శే. జేకబ్ చెంబర్లిన్ దొరగారు మరియిద్దరు క్రైస్తవ అమెరికన్ మిషనరీల సాయమున స్థాపింపబడి 75 సంవత్సరములు జయప్రదముగ సాగింపబడి నేడు రత్నోత్సవమును జరుపుచున్నది. 23 తేది మొదలు 29 వ తేదివరకు వివిధకార్య కలాపములతోను పుంగనూరు, పలమనేరు, ఇంకను పల్లెటూర్ల యందలి క్రైస్తవసంఘముల సహకారముతోను రత్నోత్సవమును జయప్రదముగ జరుపుచున్నది. ఈసంఘపు యాజమాన్య

బ్రిటిష్ ప్రధాని చర్చిల్

"ప్రతిజీవితమునకు ఏదో ఒకలక్ష్యముండవలెను"—చర్చిల్

నిరంకుశ మేధావి—ఊహలకు క్రియలు శ్రుతిచేసిన శిల్పి—

వైయొలెట్ బాన్హాంకార్టరుసతి

ఒక సంవత్సరంక్రిందట చర్చిలుగారిమాట అరణ్యరోదనగాఉండేది. ఆతనికి పార్లమెంటులో పార్టీబలం ఉండేదికాదు. దేశంలో కూడా కట్టుదిట్టమైన పలుకుబడి లేదు. చర్చిలుగారిని కూడా మంత్రివర్గంలో చేర్చితే బాగుంటుందని సూచిస్తే ఆసలుపోసు గౌరవంగల పైత్రికలలో ప్రకటించడంకూడా మంచిది కాదని భావింపబడెను.

కాని కాలచక్రం తిరిగింది. నేడు ఆయన ఆంగ్లజాతికి సారథిగాఉన్నాడు. ఆయనప్రతి కక్షులందరూ నేడు ఆయననే ఆశ్రయించుకొని ఉన్నారు.

ఒక్కొక్కప్పుడు జాతీయ నాయకులైనవారు కేవలం రోజులు కలిసిరావడంవల్ల నాయకులుకాకుండ స్వయంప్రతిభవల్లనే నాయకత్వం చూపించవలసివస్తుంది. వారి శక్తికిమించినకార్యభారములను నిర్వహింపవలసివస్తుంది. సామాన్య జనాలలో గొప్పవాళ్లుగా వెలసినవారు అసాధారణకాలంలో కొద్దివాళ్లుగా కన్పిస్తారు. చర్చిల్లుగారి విషయంలో ఆయన ప్రతిభాప్రభావమును ప్రజలుగ్రహించారు. చర్చిల్లుగారు పెడత్రోవల బోయేవాడనిన్ని, నమ్మ ఉండదగినవాడు కాడనిన్ని, ఇదివరలో ఆయననుగూర్చి చెప్పుతూ ఉండేవారు. ప్రశాంత దినములలో హాయిగా కుర్చీలో కూర్చుండే మనిషి కాదు. ఆమాట నిజమే. కాని యీ సంగ్రామ పరిస్థితులలో, భూమి గజగజలాడే యీ సమయంలో ప్రపంచనాగరికతా విజ్ఞానమే అధోగతి పాలయ్యే ఈ ప్రళయావస్థలో నుండెదెదరు లేకుండా మబ్బులలో మెరుపు తీగవలె ఉరుముల గర్జనల మధ్య దేశాన్ని రక్షించడానికి పూనుకొని చర్చిల్లుగారు తిరుగుచున్నారు.

కాలమునకు తగిన నాయకుడు

చర్చిల్లుగారి సామర్థ్యం లోకానికి తెలియడానికి ఇంతకాల మెందుకుపట్టింది? చర్చిల్లుగారికిప్పుడు 65 ఏండ్లవయస్సు. రాజకీయరంగంలో 40 ఏండ్లనుంచి ధాటీగా పని చేస్తున్నాడు. కాని యింతవరకు దేశంలో ఏ పార్టీకిన్నీ నాయకుడుగా లేడు. అటువంటివాడు నేడు దేశమునంతను నడిపించే మహానాయకుడైనాడు. ఎందుచేత?

ఇందుకు చర్చిల్లుగారే సమాధానం చెప్పినారు. ఒక ప్రముఖుడు ప్రజలకు తన సందేశమును తన సదుపదేశమును బోధించేటప్పుడు అతని సదుపదేశము దేశంలోని ప్రజలకు అవసరమైయుండాలి. ప్రజలకు కొంత హృదయపరిపక్వమైయుండాలి. సదుపదేశాగత్యము సుముఖత్వము రెండూ ఉండాలి. చర్చిల్లుగారి విషయములో రెండూ సంభవించినవి. దేశానికి ఆయనఉపదేశం కావాలి. ఆయన ఉపదేశం వినడానికి, అనుసరించడానికి దేశం తయారుగా ఉంది.

ఆయన ఏ పార్టీతరఫునైనను మడికట్టుకొని మాట్లాడేపార్టీ పక్షపాతి కాదు. ఆయనది స్వయం వ్యక్తిత్వం. స్వతంత్రాలోచనగల ప్రతిభ. అందువల్ల ఆయాపార్టీలను వేర్వేరు స్థిరమైన శాఖలుగా ఆయన అంగీకరించడు. ఏదో ఒక సిద్ధాంతమును లోకంటిపాటుగా ఆయన పాడడు. ఒక్కొక్క పార్టీలో చేరినవారందరూ ఆపార్టీసిద్ధాంతాలను జీర్ణంచేసుకొన్నవారుకారని ఆయనకు తెలియును. రుచించినా రుచించకపోయినా ఆయా పార్టీలలో ప్రమాదవశంగా కొందరు చేరింటారు.

ఏకైక సర్వపక్ష సమన్వయప్రజ్ఞ

[illegible]గారికి నచ్చిందే టోరీ పార్టీ. ఇంగ్లండుకు అర్థంలేనిపార్టీకట్టుబాట్లు అంటే ఆయనకు గొప్ప జమీందారీ వంశ[illegible]గర్వపరంపరానుగతమైన అభిమాన[illegible]నప్పటికీ, తాను ఏ తరగతిలోని[illegible]నివాడు కాడు. ఆయన చాలా [illegible]ములు గల స్వతంత్రాలోచనా[illegible]టివుపక్షంతో కూడా కలిసి[illegible]నికి ఆయన కట్టి ఆక్షేపణ[illegible] ఆయన ఎప్పుడూ ఏదో క్రొత్త[illegible]తపోకడలలో విహరిస్తు ఉండే[illegible]నపరిస్థితులు పద్ధతులు చూస్తే[illegible]సంతృప్తి కలిగేది. ఈ అసంతృ[illegible]పల్లడించేవాడు గాని మనస్సులో[illegible] కాడు.

[illegible]పార్టీవారు ఆయనకు ఎక్కువ ఉత్సా[illegible]క్కువ అవకాశం కలుగజేసారు. ఆయన[illegible]గా ప్రజాస్వామ్యసిద్ధాంతి యైనప్పటికిని[illegible]గా లిబరలుపార్టీతో ఏకీభవించినవాడు [illegible]కాడు. ఆయన నిజకల్పం పరిశీలిస్తే నిరంకుశ మేధావి.

చర్చిల్లుగారు తన జీవితమును గూర్చి తానే ప్రస్తావిస్తూ "నిత్య సంచార పరిశీలన" చేసే జీవితం ఇది అని చెప్పుకొనెను. నా "ప్రారంభ కాలము" అనే పుస్తకములో ఆయన తన జీవిత ప్రారంభానుభవములను సంపూర్ణంగా వర్ణించెను. ఆయన కండ్లముందు జరుగుతున్న నాటకమంతా ఆయన ఆ రోజులలో చూస్తూఉండేవాడు, ఆయన పకాలములో జన్మించలేదనియు ఋతువు దాటిన సిమ్మట పుట్టినవాడనియు నేనికిని నా కొక గట్టినమ్మకము కలదు. చర్చిల్లుగారిట్లు వ్రాసిరి:—

ఊహలు - చేతులు

"ఏ మనిషి జీవితమైనా ఏదో ఒక లక్ష్యమునకు అంటగట్టబడినదిగా ఉండవలెను. భావము, క్రియ ఆలక్ష్యమునకు ముడిపెట్టబడియుండవలెను. కాని ఆ రోజులలో భావములకు చేతులకు సంబంధం ఉండేది కాదు. క్రియలకు మాటలకు సమప్రతి ఉండే కాలంలో, ఉద్భవించవలసిన మహానీయు డితడు.

ఆయనఊహ ఎంతవరకు పోతుందో ఆయన దేహంకూడా తదనుగుణంగా అనుష్ఠించడానికి వంటనడుస్తునే ఉండాలి. ఆయనకు మనస్సులో యుద్ధసంకల్పం కలిగితే ఆయన నేనలను నడిపించులకు సిద్ధం కావలసిందే. ఆయన శిల్పకారులతో మాట్లాడుతూవాదిస్తే తానుకూడా ఒక గోడకట్టి చూపించవలసిందే. ఆయన భావాలు చేతులకలిసి ఏకప్రతిలో ఉంటూ ఉండవలెననే సంకల్పం ఆయనకు అధికంగా ఉండడంచేతనే అనేకసందర్భములలో ఆయనచేసిన చర్యలు ఇతరులకు వెగటుగాతోచి ఆయనను నిరసించడం సంభవించింది. కాని ఆధునిక ప్రపంచానికి ఆయనపద్ధతి రుచించదు. ప్లానులు తయారుచేసి క్రొత్తపద్ధతులను

ఊహించి చూపించేవారు ఆ పనులను చేసిచూపించ నక్కరలేదనే భావం ప్రబలియున్నది. ఆ విధంగానే ప్రభుత్వ పరిపాలనాచక్రమంతయును ఏర్పాటు చేయబడియున్నది. ఊహించేవాళ్లువేరు. పనిచేసేవాళ్లు వేరుగా ఉన్నారు.

కాని, ప్రస్తుత యుద్ధసమయంలో ఆయన ఏ నిర్ణయంచేసినా వెంటనే అమలుపరచి చూపిస్తాడు.

నిరంతర కార్యదీక్ష

కార్యదీక్ష ఆయనతత్వంలో జీర్ణించిన ప్రధానధాతువుగా ఉంది. ఆయన జీవితంలో వ్యర్థంగా జరిగిన క్షణం లేదు. రాజకీయ వ్యవహారాలు పెడత్రోవలబట్టి సరియైన ప్రవాహానికి అడ్డములు, ఆటంకములు కల్పింపబడినప్పుడు ప్రజోద్రేకము వెల్లువలై చెలరేగినది ఆయన బొమ్మను చిత్రించినాడు. జలాశయము నిర్మాణములను నిర్మించినాడు. మైళ్లకొలది విస్తరించిన గోడలను కట్టించాడు. శాశ్వతమైన గ్రంథాలు రచించాడు. "ప్రపంచంలో ప్రత్యేకవిరుద్ధములుగా ఉండే పెక్కింటిలో సామ్యము, సమతత్వం నాకు కన్పించుచున్నది" అని చర్చిల్లుగారు వ్రాసిరి. గ్రంథము రచించడం, బొమ్మను చిత్రించడం యీరెంటికీ సామ్యం కన్పిస్తున్నది. సాధనసామగ్రులు వేర్వేరైనను రెంటికిని ప్రధాన సూత్ర మొక్కటే.

ఊహాప్రవాహముగల శిల్పి

ఆయన గ్రంథములను చదివినవారికి యీ విషయం బోధపడగలదు. రెండు రచనలను శిల్ప కల్పనలవంటివే యనిపించును, ముందుగా పునాదివేయాలి. ప్రాతిపదికాంశములను సమకూర్చాలి. చివరకు నిరూపించెడి పర్యవసానములకు ప్రాతిపదికలు ఆధారభూతములుగా ఉండాలి. చిత్రకారుడు రంగులను కుంచెతో వెదజల్లినట్లుగానే గ్రంథరచనలో అలంకారములశోభ వెదజల్లబడుచుండును. ఆయన గ్రంథరచనలోనే కార్యాచరణ కన్పించుచుండును. గాలివాటంగా నావ నడిచుసముద్రంలో కెరటములవడిని నడచినట్లుగా గ్రంథములోని భావప్రకరణములు నడచుచుండును. ఆయన గ్రంథములోని ప్రధానభావపరంపరయెప్పుడును స్తంభించియుండదు. ఆయన మాటలు, భావములు ఊహాచిత్రములు తరంగములవలె వచ్చిపడుచున్నప్పుడు ఆయన ఊహాప్రవాహములో మనమును ముందుకు త్రోయబడుచుండుము. 'కుండలో నీరు నిల్వ ఉంటుంది. కాని కుళాయిలోని నీరు పొంగి పొర్లిపోతుంది; అని సామెత ఒకటి ఉంది. అదేరీతిగా చర్చిల్లుగారి భావప్రవాహము నిరంతరజలయంత్రంవలె భావములను చిమ్ముచునే యుండును.

లిట్టను స్ట్రాచీగారు నాకు అప్పుడప్పుడు తలపుకు వస్తూఉంటారు. ఆయన మాటలను మితంగా వాడుతాడు. వృథాశబ్దవ్యయం చేయడు. ఆయన శబ్దలోభి ఆయన తెరుచు "ప్లస్ప్లుగా మాట్లాడాలి" అని ఆయన చెవునుంచి హెచ్చరిస్తూ ఉన్నట్లుగా చర్చిల్లుగారి గ్రంథాలను నేను చదువుకూఉంటే నాకు అనిపిస్తు ఉంటుంది. చర్చిల్లుగారి గ్రంథంలో భావ పోర్లిపోతూ ఉంటుంది. ఆయనకు విరివిగా వ్రాయడంలోనే సరదా!

శబ్దమాధుర్య విపాసి

ఆయనచిన్నజాతినుండియు ఆయనకు శబ్దజాలములే ఆటవస్తువులుగా ఉన్నాయి. 22ఏండ్ల వయస్సులో బెంగుళూరులో సైనికభటుడుగా ఉన్నప్పటినుండియు ఆయన శబ్ద సాధకము చేస్తూ ఉండేవాడు. భావానికి తగినమాట వెదకి ఏర్పాటుకూర్చుకొనేవాడు.

"రంధ్రములలో సరిపడే బిరడాలను బిళ్లలను తయారుచేసినట్లుగా మాటలను ఏరికోరి కూర్చుకొనేవాడిని. కొన్నిమాటలయొక్క సరియైన అన్వయప్రయోగం తెలియకుండానే ఉపయోగిస్తు ఉండేవాడిని. ఆ శబ్దములంటే నాకుభయం. అవకతవకగా ఉపయోగిస్తే ప్రమాదకర మని యెంచి ప్రయోగించేవాణ్ణికాదు" అని చర్చిలుగారు వ్రాసికొనిరి. ఆయనతో ఆఖరిపిమ్మట పెక్కు సంవత్సరముల తర్వాత నేను కలిసికొన్నాను. ఆ సమావేశసందర్భం నాకు బాగా జ్ఞాపకమున్నది. అదియొక విందుసందర్భం. నేనప్పుడు పడుచుపిల్లను. ఆయన అప్పట్లో దక్షిణాఫ్రికాలో సాధించినఘనకార్యములవల్ల కొంత ప్రసిద్ధి పొందియున్నాడు. ఆయన సంపాదించిన దంతా కీర్తికాదనిన్నీ పొందినదంతా పెద్దపేరేననిన్నీ ఆయననుగూర్చి వ్యాఖ్యానం చేసినవాళ్లు ఆరోజులలో అనేవారు. విన్స్టన్ చర్చిలుగారు ఆ రోజులలో కూడా అనవసరంగా మనుష్యుల్ని రెచ్చగొట్టేవారు. ఆయన అనాలోచితంగానే యీ పని చేసేవారు. ఆయన ఎప్పుడు సూక్ష్మబుద్ధితో దగ్గరత్రోవలు ఆలోచించేవాడు. అమితమైన ఆత్మధైర్యంతో ముందంజ వేసేవాడు. లోకాచారములను, కట్టుబాట్లను లక్ష్యం చేసేవాడు కాడు.

అసలు ఆనాటి విందుకథ చెప్తాను. ఈ పడుచువాని ప్రక్కనే ఆ విందులో నేను కూర్చున్నాను. అంతవరకు నేను చూచిన యితరయువకులవలె అతడు నాకు కన్పించలేదు. కొంతసేపువరకు అతడేదో ఆలోచనామగ్నుడై యున్నాడు. ఆటపిమ్మట ప్రక్కను నేను కూర్చున్నసంగతి స్మృతికి వచ్చినట్లుగా నావైపు తిరిగి "శబ్దములయొక్క అర్థమునకు భిన్నమైన మాధుర్యము, సమ్మోహనము వాని యందు కలదా?" అని ఆయన నన్ను ప్రశ్నించెను. నేను "అవును" అని జవాబు చెప్పి ప్రాచీనప్రబంధములోని రెండు పద్యపాదములను చదివి వినిపించాను.

కావ్యపఠనము

"ఏదో! ఆపద్యం. తిరిగి చదువు. అంత సొగసైన పద్యము నే నెన్నడూ వినలేదు" అని చర్చిలుగారు నాతో అన్నారు కీట్సుకవి వ్రాసిన "నైటింగేలునుగూర్చిన గీతము"ను చర్చిలుగారు చదివియుండకపోవుట నాకు వింతగా తోచెను. కాని ఆటపిమ్మట ఆయనను నేను కలిసికొన్న తర్వాత కీట్సుకవి వ్రాసినగీతముల నన్నింటిని ఆయన కంఠపాఠంగా ఒప్పగించెను. అప్పటికి నాకు 19 సంవత్సరముల వయస్సు. అంతసాహిత్యాభిలాషయున్ను శబ్దమాధుర్యాభిరుచియున్ను గల యీయువకుడు సాహిత్యగోష్ఠిని విడిచిపెట్టుట ఎందువల్ల నా? అని నేను ఆశ్చర్యపడితిని. అప్పటినుండియు ఆయనప్రతిభ నాకు మరింత ఆశ్చర్యకరమవుతూ ఉండేది. ఆప్రతిభ నాకు లేకపోయిందే అనికించ ఉండేది ప్రస్తుత విద్యాబోధనాపద్ధతులనే నేను శంకింపజొచ్చితిని.

ప్రాచీన గ్రీకు లాటిను సాహిత్యానిర్లక్ష్యము

ప్రాచీన గ్రీకు, లాటిను భాషాప్రబంధములయెడల ఆయనకు అసహ్యం ఉండేది. స్పష్టంగా పైకి తన అసహ్యం వెల్లడించేవాడు. "ప్రాచీనపు రోమనులు, గ్రీకులు అందరికన్న తొల్దొల్లగా గొప్ప సాహిత్య రచనలను చేయడంవల్ల వారిని గొప్పగా కొనియాడుచున్నారు వారిని కొనియాడడంలో అతిశయోక్తి చాలా ఉంది" అని చర్చిలుగారు నా తండ్రిగారితో అంటూఉండేవారు. అప్పటికే ప్రపంచంలో మానవకోటి కొంతకాలము నుండి వ్యవహరిస్తూ ఉన్నప్పటికి, ఇతర దేశాలలో లేని విజ్ఞానవికాసం గ్రీకులకు, రోమనులకు అప్పట్లో కలిగినందువల్ల వారిని ప్రశంసించవలసియుంటుం దని నా తండ్రిగారు వాదించేవారు. కాని చర్చిలుగారు ఆమాటలను చెవినిపెట్టేవారు కారు.

ప్రాచీన గ్రీకు, లాటిను ప్రబంధాలను చర్చిలుగారు చదివియుండినయెడల ఆయన ఇంగ్లీషు శైలి కొంతవరకు చెడియుండేది. ఆయన గ్రీకు, లాటినుగ్రంథాలను చదువలేదని విచారపడేవారుండరు. ఆయనకు సహజమైన శబ్దమాధుర్యజ్ఞానం వుంది. దానికి శ్రుతి చేయవలసిన పనిలేదు. "ఆంగ్లసౌష్ఠవ" సౌభాగ్యము ఆయనకు రక్తగతమై, శిల్పగతమై జీర్ణించియున్నది. పార్లమెంటు సభలో ఆయన ఇటీవల నొసంగిన మూడు చిట్టచివరి యుపన్యాసములను ప్రాచీనులను మహావక్తల వాగ్ధాటికి సాటిరాగలవు. ఆ భావములో ఉన్న వేడిమి. పోడిమి ఆయనకే తెలుసు, ప్రతివాక్యంలోను తెలవని తెలంపుగా ఏదో ఒక భావము పైకి దుముకుతూ ఉంటుంది.

ఏకాగ్రచిత్తత

ఇటువంటి భిన్న ప్రతిభావిశేషసమన్వితమైన బిరి జీవితమునకు సాధనభూతమయిన అంశములను గమనించుటలో ఒక్క ముఖ్యాంశమును లెక్కింపవలసియున్నది. చర్చిలుగారు నిర్విరామము లేకుండా శ్రమపడ్డారు, అమోఘమైన ఏకాగ్రచిత్తత వారికి కలదు. గొప్ప మేధాసంపద గలవారికి సామాన్యులకన్నా అధికమైన జ్ఞానసంపద ఉండదు; కాని ఉన్న స్వల్పులనే వారు చాలా పెద్దవిషయములలో వినియోగించి అమితంగా కేంద్రీకరించి పనిచేస్తారు. అని విలియం జేమ్స్‌గారు చెప్పియున్నారు. చర్చిలుగారికికూడా అతి చాదస్తమైన ఏకాగ్రచిత్తం ఉన్నది.

అటువంటి ఏకాగ్రచిత్తతనే వారిస్వయం తన దేహాన్ని రక్షించునిమిత్తమై వినియోగించి ప్రయోగిస్తున్నారు. గొప్ప రాజకీయవేత్తగాను, గొప్ప వక్తగాను, గొప్పకళావేత్తగాను, ఆయన పేరు చిరస్మరణీయము; కాని ఆయన అంత్యయులలో మహాప్రముఖు డని భావి చరిత్రకారుడు లిప్పక పేర్కొనగలడు. (జాన్ ఆఫ్ లండన్)

చింతలపూడి తాలూకాలో కాంగ్రెసు ప్రచారము

ఏలూరు, సెప్టెంబరు 28:—

శ్రీ మాగంటి బాపినీడుగారున్ను, చింతలపూడితాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులు శ్రీ చిలుకూరి వెంకటప్పారెడ్డిగారున్ను శ్రీమల్లారెడ్డి శేషయ్యగారున్ను కలసి నిన్నటిదినము చింతలపూడితాలూకాలో కాంగ్రెసు ప్రచారము నిమిత్తము పర్యటనము జేసియుండిరి.

నిన్న యువయము ఏలూరు నుండి బయలుదేరి ముందుగా ధర్మాజీగూడెం వెళ్లియుండిరి. అట శ్రీ శేషయ్యగారి అధ్యక్షతను బహిరంగ సభ జరిగెను. బాపినీడు, వెంకటప్పారెడ్డిగార్లు ఉపన్యసించిరి.

తరువాత ప్రగడవరంగ్రామం నుండి మధ్యాహ్నము బహిరంగసభ జరుపబడెను. శ్రీ కోటారెడ్డి(పంచాయతీబోర్డుఅధ్యక్షులు)అధ్యక్షతవహించిరి. అంతట శ్రీ బాపినీడుగారికి గ్రామస్థులచే టీపార్టీ యొసంగబడెను.

సాయంకాలము పైవారందరూ చింతలపూడి వెళ్లిరి. చింతలపూడిలో, జిల్లాబోర్డు సభ్యులు సయ్యద్ మహమ్మద్ అబ్దుల్లాగారి అధ్యక్షతను పెద్ద బహిరంగసభ జరిగెను. సభయందు శ్రీ బాపినీడుగారు బొంబాయియందు జరిగిన అఖిలభారతకాంగ్రెసు మహాసభా తీర్మానముల గురించియు, కాంగ్రెసు సభ్యుల జేర్పించుట గురించియూ విపులముగా నుపన్యసించిరి.

తరువాత సభయందు, భారతదేశ ఏకైక నాయకుడను మహాత్మాగాంధీజీతో ప్రభుత్వమువారు రాజీపడి, వారి కోర్కెలను అంగీకరించినచో, బ్రిటీషు ప్రభుత్వమువారికి వారి విరోధులైన నాజీప్రభుత్వముతోపోరాడుటకు బలమధికమగునని ఈ సభవారి అభిప్రాయమనియూ, ప్రజలచే ఎన్నుకొనబడిన శాసన సభ్యులు సమావేశమగుటకు శాసన సభా మందిరమును నిరాకరించిన ప్రభుత్వ చర్యను నిరసించుచునూ, భారతదేశమునకు వెంటనే సంపూర్ణ స్వాతంత్ర్యము నిచ్చవలసినదిగా ప్రభుత్వమును కోరుచున్నూ తీర్మానములు గావింపబడెను.

గత వారంరోజులనుండి జరుపబడుచున్న స్థానిక దివ్యజ్ఞానసమాజ శాఖా వార్షికోత్సవ సందర్భమున సుప్రసిద్ధా లాడ్జియందు నిన్న సాయంకాలము శ్రీ వల్లూరి బలరామరావుగారు "థియసాఫికల్ సోషలిజం"ను గురించియూ, నేడు శ్రీ పోలూరి వెంకటరామేశ్వరరావుగారు "మానవుడు-వాని వివిధ శరీరములు" అను విషయమును గురించియూ నుపన్యసించిరి.

ఏలూరు, సెప్టెంబరు 29:—

శ్రీ రాజారామమోహన రాయలువారి 102 వర్ధంతి నేడు స్థానిక ప్రార్థనా సమాజమువారిచే జరుపబడెను. ఉదయమే ప్రార్థనా మందిరమున ప్రార్థన జరుపబడెను. ఆసమయమున శ్రీ కొమరాజు హనుమంతరావుగారు పాసకష్ఠానము హించిరి. అనంతరము సాయంకాలము దివ్యజ్ఞాన సమాజ ఆవరణయందు బ్రహ్మశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారి అధ్యక్షతను బహిరంగసభ జరుపబడెను. సభకు పలువురు స్త్రీ పురుషులు విచ్చేసిరి. సభయందు శ్రీ నరసింహం పంతులుగారును, శ్రీ కొమరాజు హనుమంతరావు, మోతే నారాయణరావుగార్లును తదితరులను శ్రీరాజా రామమోహనుని జీవితమునుగురించియు, వారి యాదేశమును గురించియు విపులముగా యుపన్యసించిరి.

తణికెళ్ళ వెంకటచలపతిగారి అరెస్టు

ఏలూరు, సెప్టెంబరు 27:—

ఇదివరలో ప. గోదావరి జిల్లాకాంగ్రెసు కార్యాలయము మేనేజరుగాపనిచేసి 4 నెలలనుండి పేంద్రగ్రామమున ఇంటర్నుమెంటులో నుంచబడిన శ్రీ తణికెళ్ళ వెంకటచలపతిగారిని భీమవరం పోలీసువారు అరెస్టుచేసి చింతలపూడి తీసికొనివచ్చి అచ్చటనబుకెయిలులో నుంచిరనియు వార్త [illegible] (స్వ. వి.)

ఉపాధ్యాయ పండిత పరిషత్తు

కాకినాడ, సెప్టెంబరు 28 —

27 9-40 తేదిని కాకినాడలో, ఉపాధ్యాయ పండిత పరిషదధికారివర్గ సమావేశము జరిగినది నెల్లూరుపురమున జరిగిన దశమవార్షిక మహాసభయందలి తీర్మానములనుగుఱించి ప్రభుత్వము వారికి విన్నపము నంపుట, పరిషత్తునకంగముగా బ్రారంభింపబోవు 'ఆంధ్ర విజ్ఞానపరిషత్శాఖ'ను గురించి ప్రచారము సల్పుట, పండితులకు మిక్కిలి తక్కువగా జీతము లిచ్చెడి కొన్ని ప్రయివేటు బడుల యధికారులకు పరిషత్తు తరఫున విజ్ఞప్తుల నంపుట మొదలగు విషయములు తీర్మానింపబడినవి. (ఒ. వి)

యువతీ శాంతి సైన్యదళం

స్త్రీల ఆంధ్రరాష్ట్రవాంఛ

ప.గో. జిల్లా మహిళాసంఘం తీర్మానాలు

(స్వకీయవిలేఖరి)

తాడేపల్లిగూడెం, సెప్టెంబరు 29:—

నిన్నయిచట పశ్చిమ గోదావరిజిల్లా మహిళా మహాజన సభ జరిగెను. రాజమండ్రి ఆంధ్ర యువతీ సంస్కృతి కళాశాలా ప్రిన్సిపాలు బస్తుల కౌమారక్షమ్మగారు అధ్యక్షత వహించిరి.

ఆహ్వానసంఘాధ్యక్షురాలు శ్రీమతి జంధ్యాల సుందరమ్మగారు, సతీహితసమితితరఫున శ్రీమతి దాసోజీ వరపు లక్ష్మీనర్సమ్మగారు స్వాగత పత్రాలు సమర్పించారు.

దేవులపల్లి సత్యవతమ్మగారు స్త్రీవిద్యగూర్చి ప్రారంభోపన్యాసంచేస్తు, రస్యా అవలంబించిన విధానమును కీర్తించిరి.

శ్రీమతి తాడికొండ శ్రీదమయంతీ దేవిగారు సతీహితవులచదివిరి. ఉభయ భాషాప్రవీణ రావూరి కృష్ణమ్మగారు భక్తిగురించి పెద్ద వ్యాసం చదివారు. ప్రత్యేకాంధ్రరాష్ట్రావశ్యకత, స్త్రీలతో డ్వాటలగూర్చి ఉభయభాషాప్రవీణ యం. మొ. వేదవల్లి తాయారమ్మగారు విపులంగా ఉపన్యసించారు. మహిళాసమాజాలు గ్రంథాలయాలుగూర్చి శ్రీమతులు పట్టం రూపావతమ్మ, దాసోజీ వరపు లక్ష్మీనర్సమ్మగార్లు మాట్లాడిరి. ఘోషా పద్ధతి, బాల్యవివాహముల వలన నష్టములుగూర్చి శ్రీమతి ఎర్రాలక్ష్మీకాంతమ్మగారు ప్రసంగించారు.

వితంతు శరణాలయాలు, కీ॥ శే॥ వీరేశలింగం పంతులుగారి గూర్చి శ్రీమతులు ముల్పూరి చుక్కమ్మ, గొడె వెంకటరమణమ్మగార్లు ప్రస్తావించారు.

శ్రీమతి చుక్కమ్మగారు స్త్రీలను స్థానిక సంస్థల్లో పాల్గొన హెచ్చరించారు. వీరు పశ్చిమగోదావరి జిల్లా బోర్డు సభ్యులు, అధ్యక్షులు డాక్టరు రంగయ్యగారి సతి. ఉభయభాషాప్రవీణ బత్తుల కౌమారక్షమ్మగారు హరిజన సమస్యా పరిష్కారానికి స్త్రీలకర్తవ్య మెరింగించారు.

బాలికలకు నిర్బంధ ప్రాథమికవిద్య, స్త్రీలకు ఒక ప్రత్యేక కళాశాల, వార్ధా విద్యావిధానము, ఘోషా బాల్యవివాహముల రద్దు చేయుట, వితంతువివాహ ప్రోత్సాహము, సత్వర ప్రత్యేకాంధ్ర రాష్ట్రము, జిల్లాబోర్డు పాఠశాలల్లో వితంతువుల కుచితవిద్య, కన్యా, వరశుల్కములనాపు శాసనము, జిల్లాబోర్డు పాఠశాలల్లో యువతీ శాంతి సైన్యదళము, తండ్రి భర్త ఆస్తిలో స్త్రీలకు సమానభాగములు కోరుతూ తీర్మానాలు జరిగెను.

స్త్రీలకమూల్యోపకార మొనర్చిన కీ. శే. కందుకూరి వీరేశలింగం పంతులుగారు, గృహలక్ష్మి పత్రికాసంపాదకులు డాక్టరు కె. ఎన్. కేశవరావుగార్లు, ఆంధ్రసామాజిక చిత్రదర్శకులకూ, కాంగ్రెసు నాయకత్వము వహించినందులకు మహాత్మాగాంధీగారు, కృష్ణాజిల్లాబోర్డు ఉపాధ్యక్షులు రామసుబ్బమ్మగారు, ఏలూరు పురపాలక సంఘాధ్యక్షురాలు శ్రీమతి చుండూరి రత్నమ్మగారు అభినందింపబడిరి.

సభానంతరం ప్రతినిధులకు అల్పాహార భోజనవిందు లొనర్పబడెను.

శ్రీమతి వసుంధరాదేవి, మరియొక బాలిక నృత్యప్రదర్శనం చేశారు.

నేడిక్రింద వారు మరికొందరు పశ్చిమగోదావరిజిల్లా మహిళాసంఘ కార్యనిర్వాహకులుగా ఎన్నుకోబడిరి.

అధ్యక్షురాలు శ్రీమతి ముల్పూరి చుక్కమ్మగారు (ఏలూరు), కార్యదర్శులు శ్రీమతులు దాసోజీవరపు లక్ష్మీనర్సమ్మ, పట్టం రూపావతమ్మ (పెంటపాడు), ఉభయభాషాప్రవీణ యం. మొ. వేదవల్లి తాయారమ్మ (కొవ్వూరు) గార్లు; సభ్యురాండ్రు శ్రీమతులు దేవులపల్లి సత్యవతమ్మ (తణుకు), కొటికలపూడి సరస్వతమ్మ (పూళ్ల), వేమూరి అమ్మాయమ్మ (కొవ్వూరు), దోణంరాజు లక్ష్మీబాయమ్మ (ముత్యాలపాడు), జన్వాడి రాజరత్నమ్మ (ఏలూరు), చుండూరి రత్నమ్మ (ఏలూరు), దాసోజీవరపు వేంకటలక్ష్మీనర్సమ్మ గార్లు.

గుంటూరు తాలూకా గ్రంథాలయసంఘము

గుంటూరు, సెప్టెంబరు 28:—

పై సంఘము ఎన్నికలు ఉన్నవలో జరిగిన తాలూకా మహాజనసభా సమావేశములో జరుపబడెను. ఈక్రిందివారు కార్యనిర్వాహకవర్గము 1940-41 కు ఏర్పాటుచేయబడినది. ముండలపర్తి ఉపేంద్రశర్మగారు యం. ఏ. అధ్యక్షులు, నిళ్ళంకరావు రత్నయ్యగారు, ఉన్నవ రామలింగముగారు, ఉపాధ్యక్షులు, పెద్లూరి నాగభూషణముగారు మేనేజరు నాగేశ్వరరావుగారు కార్యదర్శులు, కొర్నెపాటి రామకృష్ణయ్యగారు కోశాధికారి, మరి ఆర్గురుసభ్యులు గ్రామగ్రంథాలయముల ప్రతినిధులనుండి ఎన్నుకోబడిరి. ప్రభుత్వమువారు గ్రంథాలయములకు గ్రాంటులనిచ్చి ఆదరించవలసినదిగను, గ్రంథాలయసేవకులలో ఉత్తమస్థానమునందిన శ్రీ నాళము కృష్ణారావుగారికి పెన్షనూ రిజర్వు పెంచిన రాజమహేంద్రవరం పౌరులను అభినందించుటకును, ఈసంఘము జిల్లా దేశ గ్రంథాలయసంఘములలో జీర్ణోద్ధరణకును తీర్మానములు చేయబడెను.

తాలూకా మహాజనసభ ముందు నెలలో ఏటుకూరు హరిజనగ్రంథాలయములో సమావేశ మగుటకు ఏర్పాట్లుజరుగుచున్నవి. (స్వ. వి.)

ప్రకటన

పశ్చిమగోదావరి, తణుకు ఏరియాలలో మా ఆంధ్ర దిన, పత్రిక వార, భారతీ మాసపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు శ్రీ పి. వంకోబాచారిగారిని మా సర్క్యులేషన్ మేనేజరుగా 2-10-40 నుండి నియమించాము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

కృతజ్ఞత

మా యొక్క పెద్దకుమార్తెయు పిఠాపురం కుమారరాజాగారి భార్యయగు యింద్రిర యొక్క అకాలమరణమువలన మాకు కలిగిన దుఃఖము నందు పాల్గొని వోదార్చిన నొల్లపల్లి యెస్టేటు రయితులకున్నూ, మిత్రులకున్నూ, బంధువులకున్నూ నా భార్యయొక్కయు నాయొక్కయు వందనములు యిందు మూలముగా అర్పించుచున్నాము.

శ్రీ మన్నారాయణ అప్పారావు,
జమీందారు నొల్లపల్లి యెస్టేటు.

యింజన్‌లు అమ్మబడును

1. రస్టన్ 6×H కోల్డుస్టార్టింగు క్రూడు ఆయిల్ యింజన్ 33 B. H. P. with self starter, water system,

2. రస్టన్ 5 H. R. కోల్డుస్టార్టింగు క్రూడు ఆయిల్ యింజన్ 24 B H. P. యిందుకు సంబంధించిన సామానులతో సహా.

వివరములకు దిగువ అడ్రసుకు వ్రాయండు :—

బలరామునిపేట, మచిలీపట్టణము. 29-9-40. } అల్లాడ సుబ్బారావు,

క్రిమినలు ప్రాసీడింగ్సు

ఆపబడుట

జస్టిసు లక్ష్మణరావుగారియెదుట

మద్రాసు, సెప్టెంబరు 27:—

గుంటూరులో "సిండికేటులఆఫ్ ఇండస్ట్రీసు లిమిటెడ్" అనేపేరుతో వ్యవహరించుచున్న ఒక లిమిటెడ్‌కంపెనీ భాగస్వామి పి. లక్ష్మీనరసింహారావు యిచ్చిన కంప్లెయింటుమీద ఆ కంపెనీ మానేజింగుడైరెక్టరు దొంతరాజు రామకృష్ణయ్య అనేవారిమీద గుంటూరు సబ్‌పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టరు గుంటూరు సబ్‌డివిజనలు మేజస్ట్రీటుగారియెదుట సదరు రామకృష్ణయ్య 2139 రూపాయల పైచిలుకు మొత్తమును దుర్వినియోగము చేసినట్లు, అక్కౌంటు పుస్తకములందు తప్పుడునమోదులను చేసినట్లును, అందువలన ఇండియను పీనలు కోడు 408, 477-ఎ. సెక్షనులకింద నేరము చేసినట్లును ఆరోపించుచు చార్జిషీటు దాఖలుచేసిరి.

ముద్దయి రామకృష్ణయ్యమీదనే గుంటూరు జిల్లామునసబు కోర్టులో ఓ. య

డాక్టరు టాగూరు
ఆరోగ్యస్థితి పై ఆందోళన

ఆంధ్రపత్రిక

1940 సం. అక్టోబరు 1 తేది మంగళవారము

శత్రుదేశముపై
బ్రిటిషు విమానదాడి

జర్మను అల్యూమినియం ఫ్యాక్టరీపై బాంబులు

శత్రువుల రేవులలో మందుగనులు వేయబడెను

స్టట్‌గార్టులోని బొగ్గుగ్యాసుయంత్రాలయముపై బ్రిటిషు బాంబులు

మాగ్డీబర్గులోని కిరసనాయిలు ఫ్యాక్టరీలు తగులబెట్టబడెను

లండను, సెప్టెంబరు 30—

బ్రిటిషు విమానాలు జర్మను లాక్రమించి యున్న రేవులలో మందుగనులను వేసినప్పిను 3 బ్రిటిషువిమానాలు తిరిగి రాలేదు. ఒకజర్మను విమానం ఉత్తరసముద్రంలో పడగొట్టబడెను.

జర్మనులకు 2 వేల విమానాలు నష్టమైనవి

ఆగస్టు, సెప్టెంబరుమాసములలో జర్మనులకు 2 వేల విమానాలు నష్టమైనవి. 5 వేల మంది సైనికులు నష్టమైరి. ఇది జర్మనులకు పెద్దదెబ్బ. ఇంతవరకును ఇంగ్లండుపై జర్మను సేనలు చండెత్తవలెనని ఎత్తులువేయబడెను. కాని ఆసన్నాహములు ఆపన్నాగములు భగ్నమైనవి. ఇంగ్లాండులోని దక్షిణప్రాంతములోగల విమానాశ్రయములను ధ్వంసం చేసినోడనే లండను మీదకు 7-9-40 తేదీని విమానదండయాత్ర సాగింపబడెను. కాని విమానాశ్రయములు భగ్నమైనవనుకొనుట పెద్ద దుర్భ్రమ.

ఆంట్వర్పు రేవు ధ్వంసమగుట

బర్లిను, సెప్టెంబరు 30: —

జర్మనులు ఆక్రమించిన హాలండులోని ఆంట్వర్పు రేవుమీదకు నేటిఉదయం బ్రిటిషువిమానాలు వచ్చి బాంబులు వేయుటవల్ల చాలా నష్టము కలిగెనని జర్మనులు ప్రకటించిరి.

బర్లినుమీద బ్రిటిషువిమానదాడి

బర్లిను, సెప్టెంబరు 30:—

గతరాత్రి బర్లినునగరమీదకు బ్రిటిషు విమానాలు వచ్చినవని జర్మనుఅధికారులు ప్రకటించిరి. జర్మనీ మధ్యభాగములోనికి కూడా బ్రిటిషువిమానములు వచ్చెను అని జర్మనుఅధికారులు ప్రకటించిరి.

జర్మనీలో జరుపబడిన విమానదాడి

మాగ్డీబర్గులోని కిరసనాయిలు ఫ్యాక్టరీలమీద గత రాత్రి బ్రిటిషు విమానాలు బాంబులను వేసెను. ఆనటి ఫ్యాక్టరీ బ్రాంకోలెను బెంజినుకంపెనీవారిది. జర్మనీ పశ్చిమదిక్కుల 200 మైళ్ల దూరములో ఉన్నది. రాత్రి 10 గంటలైన తర్వాత 3 గంటల నేపు దానిమీద బాంబులువేయబడెను. చాలా క్రిందుగానే బ్రిటిషువిమానాలు ఎగిరి గురిచూచి బాంబులను వేసెను. అనేక రంగుల మంటలు పైకి లేచెను. అటు పిమ్మట మరికొన్ని విమానాలు వచ్చి అచటనే మరికొన్ని బాంబులను వేసెను.

మాగ్డీబర్గునగరం దక్షిణభాగంలో ఉన్న రైలుస్టేషనుపైనుండి బాంబులు వేయబడెను. స్టట్‌గార్టులోని బొగ్గుగ్యాసు ఫ్యాక్టరీమీద బాంబులువేయబడెను. బోఫ్ ఫ్యాక్టరీమీద కూడ బాంబులు వేయబడెను. ఈ ఫ్యాక్టరీలో విద్యుత్తు సామగ్రులు తయారుచేయబడును గ్యాసుఫ్యాక్టరీమీద బాంబులు పడి పది సార్లు ప్రేలెను. బోఫ్ ఫ్యాక్టరీమీద 15 నిమిషములు బాంబులు వేయబడెను.

చిట్టగు ఫ్రెట్టవద్ద నున్న పెద్ద అల్యూమినియం ఫ్యాక్టరీమీద బాంబులు వేయబడెను.

ఆంట్వర్పు, ఆస్టెండు, ఫ్లషింగు, క్యాలే రేవుల వద్ద నున్న నావలపై బాంబులు వేయబడెను. ఎమ్డెంగు, నూర్డ్లాం, సోయెస్టు, కోబ్లెంజు రైలు స్టేషనుల మీదను అచటి రైలుమార్గములమీదను బాంబులు వేయబడెను.

కలోను, ఆస్నబ్రూక్, హాం అను స్టేషనులలోని గిడ్డంగులమీద బాంబులు వేయబడెను. అచట పెద్ద మంటలు లేచెను. హాన్లోవరువద్దనున్న కిరసనాయిలు యంత్రాగారంమీద రాత్రి 11 గం కొకపూర్వం బాంబులు వేయబడెను పెద్దమంటలు చాలాసేపు మండుచుండెను. కాలెనువద్దనున్న మరొక ఫ్యాక్టరీ కూడా తగులబెట్టబడెను. ఆంట్వర్పు వద్దనున్న ఒక పెద్ద విమాన నిర్మాణ ఫ్యాక్టరీమీదకూడా బాంబులు వేయబడెను.

గిఫోర్డ్, డెస్సా, ఎవర్, ఆస్కర్ లెస్టెను, ఫిలోలు అను చోట్ల గల విమానాశ్రయములపై బాంబులువేయబడెను. బెల్జియంలోను హాలండులోను ఫ్రెంచి కోస్తాలోను జర్మను సేనలు మకాముచేయుట కేర్పరచుకొన్న స్థావరమునకు అనగా యింగ్లాండుమీదకు దండెత్తివచ్చుటకై అనుకూలంగా ఏర్పరచుకొన్న స్థావరములను బ్రిటిష్ విమానములు బాంబులువేసి ధ్వంసం చేసెను.

క్యాలేరేవులోని పెద్దబారు ఫిరంగుల స్థావరములమీదను కాలైస్ నిజ్ వద్ద నున్న పెద్ద బారు ఫిరంగుల స్థావరములమీదను బాంబులు వేయబడెను,

ఫ్రెంచి కోస్తాపై బ్రిటిష్ బాంబులు

జర్మనుల పెద్ద బారుఫిరంగులపై వేయబడెను

లండను, సెప్టెంబరు 30:—

బ్రిటిష్ బాంబువిమానాలు ఫ్రెంచి కోస్తామీదకు వెళ్లి అచట కాలైస్ నిజ్ వద్ద నున్న జర్మనుల పెద్ద బారుఫిరంగుల మకాములపై బాంబులను వేసెను.

బెల్జియంకోస్తామీద కూడ బాంబులు వేయబడెను. జర్మనీలోని అల్యూమినియం ఫ్యాక్టరీలపై వేయబడెను.

ఫ్రెంచికోస్తామీద నున్న జర్మను మకాముల మీద బ్రిటిష్‌విమానాలు బాంబులువేయుటవల్ల అచటి పేలుడువల్లను ధ్వనివల్లను ఎదురుగా నున్న బ్రిటిషుకోస్తాలోని కెంటుతీరము వద్ద భూమి గజగజలాడెను. నేటిరాత్రి ఫ్రెంచికోస్తామీద బాంబులు వేయబడుటవల్ల ఆకాశము ఎర్రనికాంతితో ప్రకాశించెను. క్యాలేరేవు మీదను కాలైస్ నిజ్ వద్ద నున్న జర్మనుల పెద్దబారుఫిరంగులమీదను బాంబులు వేయబడుటవల్ల అచట మంటలు పుట్టెను. ఆమంటలలో ఆహుతియైనది. క్రిందటిరుండి జర్మను ఫిరంగులపైనున్న బ్రిటిషువిమానాలపై కాల్పబడెను.

జర్మనువిమానాలు ఇంగ్లీషుచానెలు దాటి లండనుమీదికి వచ్చెను. కాని రాత్రి మొదటిజాము లండనునగర మధ్యభాగములో శాంతముగానే గడచెను. ఇంగ్లండు యీశాన్యఆగ్నేయ భాగములందు జర్మనువిమానాలు కన్పించెను.

గత 2 మాసాలలో 42 నిమిషముల కొక జర్మను విమానము పడగొట్టబడెను

గత 2 మాసాలలోను 42 నిమిషముల కొక జర్మనువిమానం పడగొట్టబడినట్లుగా లెక్కతేలెను. కాని 20 నిమిషముల కొక విమానం పడగొట్టబడవలెనని మేజరు వాల్టరు ఎలియటుగారు చెప్పిరి

పెద్ద బారుఫిరంగి యుద్ధము

క్యాలే-డోవరురేవుల పరస్పర ఫిరంగి సంఘర్షణము-క్యాలేరేవులో మంటలు

బ్రిటిష్‌ఫిరంగులే ముందుగా ఉపక్రమించెను

లండను, సెప్టెంబరు 30:—

నేటితెల్లవారిజామున బ్రిటిష్‌వారి పెద్ద బారుఫిరంగులు ఫ్రెంచికోస్తామీదకు బారుచేయబడెను. క్యాలేరేవులో పెద్దమంటలు పుట్టెను. జర్మను ఫిరంగులు అందుకుప్రతిగా తిరిగి కాల్పబడెను. 20 నిమిషముల కొకమారు 4 గుండ్లు చొప్పున కాల్పబడెను తిరిగి జర్మనుల పెద్ద బారుఫిరంగులు నేటిఉదయము కాల్పబడెను. డోవరురేవు మీదకు అరగంటసేపు కాల్పబడెను. డోవరులో ఒక్కడుమాత్రం మరణించెను. మరికొందరు గాయపడిరి. రెండుగుండ్లు సముద్రంలో పడెను. ఒకగుండు కోర్టుమీద పడెను. దుకాణముల గుమ్మములు ద్వారములు కిటికీలుఅద్దములు ధ్వంసమయ్యెను. కోర్టుమీద గోయిపడెను. ఒకగదిలో కూర్చున్నవారికి చాలమందికి దెబ్బలుతగిలెను. బ్రిటిష్‌ఫిరంగులుకూడా తిరిగి అందుకు ప్రతీకారంగా కాల్పబడెను మధ్యాహ్నం అనుపరికి జర్మనిఫిరంగులు కాల్పబడుట ఆపివేయబడెను.

(రూటరు)

యునైటెడు స్టేట్సుకు లాటిన్ మిలిటరీ ఉద్యోగస్థులు వచ్చుట

వాషింగుటను, అక్టోబరు 1:—

యునైటెడ్ స్టేట్సు ప్రభుత్వమువారి ఆహ్వానం అంగీకరించి దేశరక్షణ స్థానములలో విమాన పర్యటనము చేయుటకు లాటిన్ అమెరికాలోని పెద్ద సైనికోద్యోగుల మొదటిజట్టు వచ్చినది "పశ్చిమార్ధగోళ భద్రత" విషయమున సన్నిహిత సహకారము కల్గుటకు అవకాశముండునని మార్నలు సేవాని అన్నాడు. బెర్ముడా, న్యూఫౌండ్లాండులలోనియునైటెడు స్టేట్సు సైన్యస్థానముల వివరములను సైన్యనౌకాదళశాఖలవారు తయారుచేస్తున్నారని కూడ అతడు చెప్పెను.

యుద్ధకార్యములు – రాజుగారి శ్రద్ధ



బ్రెన్‌తుపాకిని రాజుగారు తనిఖీ చేయుచున్నారు.

ఇంగ్లండుపై దాడి

47 శత్రువిమానములను పడగొట్టుట

మధ్యాహ్నము తీవ్రమగు పోరు

లండను ప్రవేశించినవిమానములు చాలా కొద్ది

లండను, సెప్టెంబరు 30:—

నేడు (సోమవారం) 47 శత్రువిమానములు కూలినట్లును, 22 బ్రిటిషు విమానములు నష్టమైనను పన్నెండింటికి సంబంధించిన చోదకులు సురక్షితముగా నున్నట్లును తెలియుచున్నది.

లివర్పూలుపై దాడిని తప్పించుట

"ఆదివారం బ్రిటిషు హరికేన్ విమానములు శత్రువిమానములను దూరమునకే తరిమివేయుటవల్ల లివర్పూలుపట్టణముపై దాడి తప్పిపోయినది. సాయంకాలం 6-30 గంటలకు బ్రిస్టల్‌చానెలు మీద గస్తీ తిరుగుచున్న హరికేన్ విమానములు, స్పిట్‌ఫైయిరు డేవిడ్సు హెడ్‌వేల్సు, రోస్లేగ్ ఐలెండు మధ్యగా లివర్పూలువైపుకు పోవుచున్న జర్మనుహీయెంకెల్ బాంబరువిమానములను గుర్తుపట్టి వాటిని ఎదుర్కొనెను. దర్శనమాత్రముననే హీయెంకెల్ విమానములు పరుగుపెట్టెననియు, ఒకటి బ్రిస్టోల్డుదగ్గర సముద్రములో పడగొట్టబడెననియు,మిగతవి తప్పించుకొని దక్షిణవైపుగా పారిపోయెననియు, ఒక విమానచోదకుడు తెలుపుచున్నాడు. ఇంకొక హీయెంకలకు వంటిదెబ్బ తగిలి ఖంటినడకలు నడుచుచుండుటవల్ల అది బయలు దేరినప్రదేశము చేరుకొనియుండజాలదు ఇతర బాంబరువిమానములు తోకకుడిచి కొంత దూరము పోయి, బరువు తగ్గించుకొనుటకై ఉత్తచోట్ల బాంబులు పడవేసెను.

ఆదివారంరాత్రి లండనుమీదను మెర్సీసైడు మీదను ఇతరప్రదేశములకన్న తీవ్రమైన దాడి సాగింపబడెను. లండనునగరములో బాంబులు మూలంగా ఒక చోట, చాలా పెద్ద మంటలు మండినవి. అవి ఇప్పుడు చల్లార్చబడినవి. ప్రజల ఆవాసములు కొన్ని కూలినవి. కొన్ని [illegible]

మెర్సీసైడులో చాలా [illegible] మంటలు మండి పెద్ద పాములకు నష్టము [illegible] ఐతే ప్రాణనష్టము చాలా తక్కువ.

లండనుకు దక్షిణమునను పశ్చిమమునను ఉన్న హోంకాంటీలలో చాలాచోట్ల ఆస్తికి నష్టము కలిగినది కాని ముత్తము నష్టము మాత్రము అత్యల్పము.

లండనుపైన ఎగురుచున్న జర్మను బాంబరోకటి ఫిరంగిగుండ్ల కెరయైనది. ఆదివారం సాయంత్రం ఒక బాంబరును, ఒక ఫైటరును బ్రిటిషు విమానములు పడగొట్టినవి. కాబట్టి శత్రువు నిన్న మొత్తం 9 బాంబరు విమానములను ఒక ఫైటరు విమానమును కోల్పోయెను. బ్రిటిషువారివి 4 విమానములు పోయినను రెండిటికి సంబంధించిన చోదకులు నిరపాయముగా నున్నారు." అని విమానమంత్రి కార్యాలయ ప్రకటనలవల్ల తెలియుచున్నది.

సోమవారం దాడుల వివరములు

సోమవారం దాడులనుగురించి విమానమంత్రి కార్యాలయమువారి ప్రకటనలవల్ల తెలియుచున్న విశేషములు:—

"జర్మను విమానములు 6 మాటలు ఇంగ్లండు ఆగ్నేయ భాగముమీదను, బ్రిస్టలు మీదను చెల్లాచెదరుగా పడవేసిన బాంబులలో గురితప్పనిది నిష్ప్రయోజనము కానిది ఒక్కటైననులేదు

లండనునగరము మీద నేడు దడుంజరిగిన రెండు దాడులు, చాలా అల్పమైనవగుటచేత బ్రిటిషువిమానములకు కొంత పని కల్పించి వాటికి అలసట కలుగజేయుటే వాటి ఉద్దేశ్యమని ఊహింపవచ్చును.

లండనుపైదాడి ప్రయత్నములు

70 జర్మనుబాంబరువిమానములు విపరీతరూపముగా వ్యాపించి పోర్ట్‌లాండు దాటిదార్చెటుమీదుగా ఎగిరెను. కాని "ఇవి లండనును సమీపింపలేదు. మధ్యాహ్నము 12) విమానము లొకమారును, 30) విమానము లొకమారును లండను ప్రవేశించుటకు ప్రయత్నించెను గాని చాలా కొద్ది సంఖ్యమాత్రము, ప్రవేశింపగలిగెను.

బ్రిస్టలుదగ్గర విమానయుద్ధము జరిగెడిది.

సాయంత్రం ఇంగ్లండు ఆగ్నేయభాగమున మీద రెండు శత్రువిమానములు బ్రిటిష్‌విమానము లేమియు చేయకుండనే కూలిపోయినవి. రెండు బ్రిటిష్‌విమానములను వేటామవేగమునకు తట్టుకొనజాలక ఒక శత్రువిమానము కూలెను. రెండవ దానిని పారపాటున ఒక జర్మనువైమానికుడే తుపాకిబారుతో క్రిందకు పడగొట్టెను.

మధ్యాహ్నము గొప్ప పోరాటము

ఇంగ్లండు దక్షిణభాగముమీద మధ్యాహ్నము జరిగిన యుద్ధమే నేడు జరిగిన పోరాటములో గొప్పవిశేష మని చెప్పవచ్చును. ఏబది అరువది ఫైటరువిమానములచే పరివేష్టితమైన 20 డార్నియర్ విమానములను చూచినంతనే బ్రిటిష్ స్పిట్‌ఫైరు విమానముల జట్టొకటి, జర్మను ఫైటరు విమానములను దాటి బాంబరు విమానముల మధ్యకు చొచ్చుకొనిపోయి వాటిలో త్రిమున నున్నవాటిని నేలకూల్చి చెల్లాచెదరుగావింపగా, రెండవబ్రిటిష్ స్క్వాడ్రన్ పైరు విమానములజట్టు జర్మను ఫైటర్లతో యుద్ధముచేసి ఆరెంటిని పడగొట్టెను. లండనులో గల పోలాండువిమానదళము ఒక డార్నియరును పడగొట్టినది. ఈదళ మింతవరకు సుమారు వంద శత్రువిమానములను కూల్చియుండును.

వెన్నంటిన బ్రిటిష్‌విమానముల కొల్పులవలన మధ్యాహ్నము నాలుగు జంకరు విమానములు సముద్రములో పడిపోయినవి.

మధ్యాహ్నంవరకు 4 మార్లు దాడులు

ఉదయమునుండి మధ్యాహ్నమువరకు, ఇంగ్లండు దక్షిణఆగ్నేయ భాగములమీద సుమారు నాల్గుసార్లు దాడి జరిగియుండును. విమాన విధ్వంసక ఫిరంగులు బాగా పనిచేసినవి. మొట్టమొదటిదాడి 9 గంటలకు, రెండవది 10-15 గంటలకు ప్రారంభమయ్యెను. శత్రువు డోవరు దాటి 40 మైళ్లు లోపలికివచ్చెను గాని లండను ప్రవేశము సాధ్యపడలేదు. ఇంగ్లండు ఆగ్నేయ భాగములో చోట్టిగ్సు చెస్నాహిల్ పట్టణముల మీద బాంబులు పడి కొంతనష్టము కలిగినది కొందరు మరణించిరి.

గంటసేపు దాటి నాల్గవమారుదాడి ప్రారంభించినది. డార్నెడు దగ్గరనే శత్రువిమానములను తరిమివేయుటవలన కోస్తాదాటివచ్చిన విమానములు చాలాకొద్ది. బాంబులువేసినట్లింతవరకు వార్త లేదు. మధ్యాహ్నం ఒంటిగంటకు జరిగిన దాడియే చాలాపెద్దది. నేటిపోరాటములో ఇదియే ఎన్నతగ్గది. 180 విమానములు పాల్గొనెనుగాని లండను నగరముప్రవేశింపకముందుగనే తరిమివేయబడెను. కొన్ని విమానములు మాత్రము తప్పించుకొనివచ్చి లండను పశ్చిమ సరిహద్దుపై బాంబులు వేసెను. నష్ట వివరము లింకను తెలియుట లేదు.

సాయంత్రం జర్మను విమానములు మూడు సమూహములుగా చీలి కెంటు సస్సెక్స్ డార్సెటుల దగ్గర కోస్తా దాటివచ్చుచున్నప్పుడు జరిగిన పోరులో బ్రిటిషు విమానములే విజయము గాంచినవి. డార్సెటు ప్రదేశములో ఒక పట్టణమునకు, తేమ్సులోయలో ఒకపట్టణమునకు శత్రువు పడవేసిన బాంబులవల్ల కొంత నష్టము కలిగినది.

సఫక్‌లో ఒకపట్టణములోకొన్ని ఇళ్లుపాడైనవి.

నేడు మొదటిసారి దాడిలో పాల్గొనిన విమానములు 60. గంటకోస్తాదాటి చిన్నజట్లుగా చీలి కొంతసేపు కోస్తాపట్టణములమీద పర్యటన మొనరించెను. రెండవదాడిలో 40 విమానము లుపయోగింపబడినవి. కొన్ని జట్లుగా చీలి,

ఇంగ్లండు-జపాను సంబంధములు

బ్రిటనుకు జపానుప్రతినిధి సలహా

ఆసియాలో నూతన వ్యవస్థ నంగీకరింప గోరుట

అక్సిస్ - జపాను సంధివిషయమై రష్యా అభిప్రాయము

టోకియో, సెప్టెంబరు 30:—

అక్సిస్ రాజ్యములవారు జపానుతో చేసికొన్న సంధి ఆంగ్లో - జపానీస్ సంబంధములయందలి చిక్కును తొలగించునని ప్రభుత్వప్రతినిధి శేషు పత్రికాప్రతినిధులసభలో ప్రకటించెను. ఎట్టులనగా, ఇప్పుడు జపానుతో వ్యవహరించుటకు ఇంగ్లండుకు ఒక్కమార్గము మాత్రమే యుండును. అది యేదన, ఆసియాఖండమునందు ఇంగ్లండు నూతనవ్యవస్థ నంగీకరించుట. బ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములతో తమ సంబంధములను చక్కబరుచుకొను ఆశను జపాను ఎన్నడు విడనాడియుండలేదని ఆయన చెప్పెను.

సోవియటుకు ఆశ్చర్యము కలుగలేదు

ప్రవాదపత్రిక వ్యాఖ్య

మాస్కో, సెప్టెంబరు 30:—

మూడురాజ్యముల సంధివిషయమై ప్రవాదపత్రిక ఇట్లు వ్రాయుచున్నది:-మూడురాజ్యముల వారిమధ్య సంధిజరుగ నున్నదను విషయము, సంధిపరకటన జరుగకపూర్వము జర్మనుప్రభుత్వమువారు సోవియటుప్రభుత్వమువారికి తెలియజేసిరి. ఒకవైపున జర్మనీ, ఇటలీ, జపానుల మధ్యను, మరియొకవైపున బ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములమధ్యను యిదివరకేర్పడియుండిన సంబంధములు ఈసంధి ద్వారా స్థిరపరుపబడుచున్నవి. సోవియటు యూనియనుకు క్రొత్తస్థితి యేమియు ఈఒడంబడికవల్ల యేర్పడియుండలేదు. ఐనను, ఈసంధివలన యుద్ధము యితరఖండములకు వ్యాపించుటయు, తీవ్రమగుటయు తటస్థించును. మున్నటివరకు యుద్ధము పశ్చిమమున ఐరోపాయందును, ఉత్తరఆఫ్రికా యందును, తూర్పున చీనాయందును జరుగుచుండెను. ఈరెంటికి సంబంధము లేకుండెను. కాని యిప్పుడు ఈస్థితి తొలగును. ఐరోపాఖండ వ్యవహారములలో జోక్యము కలిగించుకొనకుండు పద్ధతిని ఇందుమూలకముగా జపాను విడనాడును. దూరప్రాచ్య వ్యవహారములలో జోక్యము కలిగించుకొనకుండు పద్ధతిని జర్మనీ, ఇటలీలు వదలును. బ్రిటను అమెరికా సంయుక్తరాష్ట్రములఅన్యోన్యము హెచ్చుగా సైనిక సహాయముచేసికొనుటకు ఈ యుద్ధేశింపబడెనుటకు సందేహము లేదు. ఒడంబడికలో చాల ముఖ్యమైన విషయ మేమనగా, ఐరోపాలో జర్మనీ, ఇటలీల ఆధిక్యత అనియాలో జపాను ఆధిక్యత నది అంగీకరించుచున్నది. ఏ యితరరాజ్యములు ఈ ఆధిక్యతకు భంగము కలిగింప ప్రయత్నించునో ముఖ్యముగా బ్రిటను అమెరికా భంగముకలిగింపప్రయత్నించునో ఈమూడురాజ్యములు చేరి ఆప్రయత్నమును ప్రతిఘటించుటకు సంధి యుద్దేశించుచున్నది. ఒడంబడికద్వారా ఐరోపాఖండములో ఆధిక్యత జర్మనీ, ఇటలీలకు యివ్వబడినది. ఆసియాలో జపానుకొనగబడినది. ఆచరణలో ఇట్టి పంపకముచేయు ప్రయత్నము ఫలవంతమగునా యనునది మరియొక విషయము. ఇట్టి యుద్దేశ్యము ఫలప్రదము కావలసినచో జపాను, ఇటలీ జర్మనీల సేనలు యెక్కువగా తోడ్పడవలసియుండును. మరియు రానురాను తీవ్రమవుచున్న ఈ యుద్ధము యొక్క గతి మీదగూడ వది ఆధారపడియుండును.

సోవియటు యూనియనుతో తమ సంబంధములు మారలేదని సంధిలో కల మాటలు చాల ముఖ్యమైనవి సోవియటువారి తాటస్థ్యమును మూడు రాజ్యములవారు గౌరవించినట్లును, జర్మనీ, ఇటలీలతో సోవియటువారు అంగీకరించిన నాన్ ఎగ్రెషను పాక్టులబలిమిని ప్రాముఖ్యమును గౌరవించినట్లును సంధివలన స్పష్టమగుచున్నది. రష్యావారు శాంతిని తాటస్థ్యమును కోరుచున్నారు. సాధ్యమైనంతవరకు ఈ పద్ధతియే నికముందు గూడ అవలంబింపబడును.

(రూటరు)

అమెరికా ప్రజలఆగ్రహం

న్యూయార్కు టైమ్సు వ్యాఖ్య

న్యూయార్కు, సెప్టెంబరు 30:—

అమెరికాను బెదరించుటకు అక్సిస్ - జపాను ఒడంబడిక యుద్దేశింపబడియున్నది. ఈ పద్ధతి విఫలమగుననుట స్పష్టము - అని న్యూయార్కు టైమ్సుపత్రిక వ్రాయుచున్నది. మరియు గనుక యిట్లు చెప్పుచున్నది. బ్రిటిష్‌వారు జయించి ఒక యెలే ముఖ్యమో అమెరికా ప్రజలు స్వీకరించుటకు గ్రహించుచున్నారు. దోపిడియందు ఆసక్తిగల ఈ మూడురాజ్యములవారు అమెరికాప్రజీవితధ్వంసకి శత్రువులు. ఐరోపా, ఆసియా, అమెరికా ఖండములను పంచుకొనుటకు ప్రయత్నించుటమాత్రమేగాక వీరు అమెరికాఖండమునందలి ల్యాటిన్ అమెరికాలో నిరంకుశభావముల వ్యాప్తికి తోడ్పడ ప్రయత్నించుచున్నారు. ల్యాటిన్ అమెరికా ప్రజలను రెచ్చగొట్ట ప్రయత్నించుచున్నారు. ఈ ఒడంబడికద్వారా మనకు ఉపద్రవములు కలుగనున్నమాట వాస్తవమే కాని వానిని తగ్గింపనీలుగు. అమెరికాఖండమునుయొక్క ఆత్మరక్షణకై బ్రిటను, చీనాలకు హెచ్చు సహాయము చేయుట మన పాలిసీగా నుండవలెను.

(రూటరు)

డా॥ టాగూరు

రాత్రి చాలా గడబిడచేసింది

తెల్లవారింతరువాత కొంచెంఅణిగిఉంది

కలకత్తా, అక్టోబరు 1:—

"నిన్నరాత్రి అంతా డా॥ టాగూరు కవీంద్రునకు నిద్రపట్టలేదు. చాలా గడబిడగాఉంది. తెల్లవారుజామున కొంచెం నిద్రపట్టింది. ఇప్పుడు కొంచెం అణిగి పడుకొనిఉన్నారు" అని యీ ఉదయం వైద్యులు ప్రకటించారు.

నిన్న ఉదయం బాగానే ఉన్నారు. యుద్ధ వార్తలు రాజకీయపరిస్థితినిగురించి అడిగారు.

శాంతినికేతనవాసులంతా కవీంద్రునకు జబ్బుగాఉందని తెలిసింపప్పటినుంచి చాలా ఆందోళనగా ఉన్నారు. గాంధిమహాత్మునకు డా॥ టాగూరు కార్యదర్శి తంతివార్తయిస్తూ "గురుదేవుకు కొంచెం నెమ్మదిగానే ఉంది. మీరు వైస్రాయితో సూట్లాడినవిషయం యేమైంది" అని అడిగారని తెలియజేసారు.

డా॥ టాగూరు ఆరోగ్యాన్ని గురించి విచారిస్తూ నేపాలు, జాల్వారు, ఫాగూజి యీ మహారాజులు తంతినిచ్చారు. బెంగాలు గవర్నరుగారున్నూ కవీంద్రుని ఆరోగ్యాన్నిగురించి విచారిస్తూ తంతినిచ్చారు.

డా॥ జి. యస్. అరండేలుగారు రుక్మిణి అరండేలు కవీంద్రుడు స్వస్థత చెందాలని కోరుతూ సుదర్శనుండి తంతినిచ్చారు. (ఆ. ప్రె.)

11-30 గంటలప్పటి స్థితి

డా॥ బి. సి. రాయి డా॥ టాగూరుగారిని 11-30 గంటలకు పరీక్షచేసి చాలా బలహీనంగా ఉన్నారని, ఆందోళనగానే ఉన్నదని, ఇప్పుడే కొంచెం అణిగిపడుకున్నారని, అదైనా శోకం తిరుగుముఖానికి అవసరమని ప్రకటించారు.

జిన్నాగారు

బొంబాయికి పయనం

న్యూఢిల్లీ అక్టోబరు 1:—

ఎం ఏ జిన్నాగారు ఈ ఉదయం ఫ్రాంటియరు మెయిలులో బొంబాయి పోయిరి. ఈ ఉదయం ప్రకటించిన వైస్రాయి-గాంధి ఉత్తర ప్రత్యుత్తరాలమీద యేమి చెపుతారని అడిగితే, సంగతంతా వాటిని మాత్రే స్పష్టమవుతున్నదని, వాటిమీద నిక వ్యాఖ్య అనవసరమని అన్నారు. జిన్నాగారు మళ్లీ సదంబరులో అసెంబ్లీ సమావేశమునకు రావచ్చును. (ఆ. ప్రె.)

సూర్యగ్రహణం

దక్షిణాఫ్రికా జ్యోతిశ్శాస్త్రజ్ఞుల పరీక్ష

కేపుటౌను, అక్టోబరు 1:—

ఇవ్వాళ సంపూర్ణ సూర్యగ్రహణాన్ని కనిపెట్టటానికి కొత్తఫ్రేమును తీరం వాసుల్యాంగూడా 120 మైళ్ల వలయంలో ఉన్నపట్టణాలలో బ్రిటిషు, అమెరికా, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా జ్యోతిశ్శాస్త్రజ్ఞులు కనిపెట్టియున్నారు. వేలకొద్దిజనము సూర్యుణ్ణి అమావాస్యపండుగలు చేయుచున్నారు. దీనికి డబ్బును యుద్ధనిధికిస్తారు (యు)

మద్రాసు, అక్టోబరు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంపూర్ణ స్వాతంత్ర్యపక్షపాతులుగారు కేపురాష్ట్రాలు అఖిల ఆం. రా. కాం. సంఘ కార్యదర్శి నిన్న సమావేశ సందర్భమున బందరు పోతున్నారనుగా మద్రాసుకు 5 గంటేదిన వస్తారు.

[illegible] ఇటాలియన్ పత్రిక వ్రాయుచున్నది. మరియు గనుక యిట్లు చెప్పుచున్నది. బ్రిటిష్‌వారు జయించి ఒక యెలే ముఖ్యమో అమెరికా ప్రజలు స్వీకరించుటకు గ్రహించుచున్నారు. దోపిడియందు ఆసక్తిగల ఈ మూడురాజ్యములవారు అమెరికాప్రజీవితధ్వంసకి శత్రువులు. ఐరోపా, ఆసియా, అమెరికా ఖండములను పంచుకొనుటకు ప్రయత్నించుటమాత్రమేగాక వీరు అమెరికాఖండమునందలి ల్యాటిన్ అమెరికాలో నిరంకుశభావముల వ్యాప్తికి తోడ్పడ ప్రయత్నించుచున్నారు. ల్యాటిన్ అమెరికా ప్రజలను రెచ్చగొట్ట ప్రయత్నించుచున్నారు. ఈ ఒడంబడికద్వారా మనకు ఉపద్రవములు కలుగనున్నమాట వాస్తవమే కాని వానిని తగ్గింపనీలుగు. అమెరికాఖండమునుయొక్క ఆత్మరక్షణకై బ్రిటను, చీనాలకు హెచ్చు సహాయము చేయుట మన పాలిసీగా నుండవలెను.

(రూటరు)

Printed & Published by S. Sambha Prasad, at the Andhra Patrika Press, 5 & 7, Thambu Chetty St., Madras.